PEOPLES DAIRY
# పీపుల్స్ డైరీ
విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం
RNI NO: TEL/TEL/2009/28544

రిపోర్టర్లు కావలెను
రాష్ట్రవ్యాప్తంగా వినూత్న శైలిలో దూసుకెళ్తూ, సంచలనాలకు కేరాఫ్‌గా మారిన 'పీపుల్స్‌డైరీ' దినపత్రికలో పనిచేయుటకు
మండలాలు, నియోజవర్గాల వారీగా విలేకరలు కావలెను
తెలుగు భాషపై పట్టు ఉండి రాజకీయ, సామాజిక అంశాలపై రాయగల నేర్పు ఉన్న అభ్యర్థులు క్రింది నెంబర్లకు ఫోన్ చేయండి...
9493019044, 9618509859
పీపుల్స్ డైరీ

సంపుటి : 15 | సంచిక : 39 | Vol : 15 | Issue : 39 | Editor : KONDAPARTHI KIRAN | CELL:9493019044 | కరీంనగర్, మంగళవారం 10 జూన్ 2025 | Karimnagar, Tuesday 10 June 2025 | TELANGANA & ANDHRA PRADESH | పేజీలు : 08 | వెల రూ : 4-00 | Pages : 08 | Price : 4-00

## మరో కీలక అడుగు..

- ఆర్ఆర్ఆర్ వరకు మెట్రోవాటర్ బోర్డు సేవల విస్తరణకు యోచన
- సిద్ధం చేస్తున్న కార్యాచరణ ప్రణాళిక
- అంతర్జాతీయ నగరంగా ఎదిగేందుకు అవకాశం
- వేగంగా పెరగనున్న నిర్మాణాలు
- పెరగనున్న భూముల ధరలు..



పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు తన సేవలను ట్రిపుల్ ఆర్ (రీజినల్ రింగ్ రోడ్) పరిధి వరకు విస్తరించనుంది. ముఖ్యమంత్రి ఆదేశాలతో అధికారులు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం రోజుకు 550 ఎంజీడీలు సరఫరా అవుతుండగా, విస్తరణతో 750 ఎంజీడీలు అవసరం. గోదావరి రెండో, మూడో దశ పనులు పూర్తికావడంతో అదనంగా 160 ఎంజీడీలు లభిస్తాయి. ఈ విస్తరణ రియల్ ఎస్టేట్ వృద్ధికి, భూముల విలువలు పెరగడానికి దోహదం చేస్తుంది. ప్రాంతీయ అభివృద్ధికి, ప్రజలకు జల వసతి కల్పించేందుకు ఇది కీలక నిర్ణయం. హైదరాబాద్ మహానగరం.. దాని పరిసర ప్రాంతాలకు తాగునీటి అవసరాలను తీరుస్తున్న మెట్రో వాటర్ బోర్డు, ఇప్పుడు తన సేవలను గణనీయంగా విస్తరించేందుకు సంసిద్ధమవుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు.. వాటర్ బోర్డు తన కార్యకలాపాలను రీజినల్ రింగ్ రోడ్ (ట్రిపుల్ ఆర్) పరిధి వరకు విస్తరించనుంది. ఈ విస్తరణతో హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దే ప్రభుత్వ (మిగతా 2లో...)

# భట్టికి హోంశాఖ?

## పాత మంత్రుల శాఖల్లో మార్పు

కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై హైకమాండ్‌తో చర్చలు ■ కీలక శాఖల్లో మార్పులు, చేర్పులు?

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై ఉత్కంఠ నెలకొంది. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి, వివేక్‌లకు శాఖలు కేటాయించాల్సి ఉంది. ఈ విషయమై సీఎం రేవంత్‌రెడ్డి మరికాసేపట్లో ఢిల్లీకి వెళ్లి ఏఐసీసీ అధిష్ఠానంతో చర్చించనున్నారు. ఆర్థిక, పౌర సరఫరాల శాఖలతో సహా పాత మంత్రుల శాఖల్లోనూ మార్పులు జరిగే అవకాశం ఉంది.

తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ పూర్తయింది. మంత్రులుగా ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం శాఖల కేటాయింపుపై తీవ్ర చర్చ జరుగుతోంది. కొత్త మంత్రులకు శాఖలు కేటాయించాల్సి ఉంది. ఈ విషయమై ఏఐసీసీ అధిష్ఠానంతో చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరికాసేపట్లో ఢిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో సమగ్రంగా చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.

అయితే పాత మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఆర్థిక శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రుల మార్పుపై సీఎం ఏఐసీసీ అధిష్ఠానంతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. (మిగతా 2లో...)



## అది ఒక్కరి నిర్ణయం కాదు...

- కేబినెట్ ఆమోదంతోనే ప్రాజెక్టు నిర్మాణం
- మహారాష్ట్ర ఒప్పుకోనందునే స్థలం మార్చుచేశాం
- సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం...
- కాళేశ్వరం విచారణలో హరీష్ కీలక సమాచారం..!!

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి హరీష్ హాజరయ్యారు. కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమా ధానం ఇచ్చారు. తుమ్మిడి హట్టి వద్ద చేవెళ్ల–ప్రాణహిత ప్రాజెక్ట్‌కు డిజైన్ చేసి ఎందుకు మార్చాల్సి వచ్చిందో సుదీర్ఘ వివరణతో సమాధానం చెప్పారు. తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్ట్‌ను నిర్మించాలని ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. తెలంగాణ ప్రాంతంలో నీటీ సమస్య పరిష్కారానికి వీలుగా ప్రభుత్వం కేబినెట్ ఆమోదంతో నిర్ణయాలు తీసుకుందని కమిషన్ కు హరీష్ వివరించారు. తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన సమయంలో ఆనాడు మహారాష్ట్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అభ్యంతరాలు చెప్పిందని, ఆ సమయంలో మహారాష్ట్రలోనూ, తెలంగాణలోనూ, సెంట్రల్‌లో కూడా కాంగ్రెస్ సర్కారే ఉందన్నారు. కానీ అంతర్రాష్ట్ర ఒప్పం దాలు కుదుర్చుకోవడంలో ఆనాటి కాం గ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. దాంతో తెలంగాణ ఏర్పాడ్డాక (మిగతా 2లో...)



ఎందెందు చూసినా అందదు...

## అక్రమ వసూళ్లలో తోపులు!



## వరంగల్ ట్రాఫిక్‌లో ఆ నలుగురి హవా...

- మామూళ్ల వసూలు చేయటంలో అందెవేసిన చేయి
- ఇటుక బట్టీల నుండి మొదలు
- బార్ అండ్ రెస్టారెంట్ వరకు దున్నుకునుడే?
- కిల్లి కొట్టు నుంచి మొదలు కమర్షియల్ షాపింగ్ మాల్స్ వరకు విడిచిపెట్టరు
- ఐరన్ దుకాణం నుండి మొదలు అనాజ్ వ్యాపారులను వదిలేదిలే...
- భారీ వాహనాలు సిటీలోకి ఎంట్రీ కావాలన్నా రేటు కట్టాల్సిందే
- రైల్వే, బస్ స్టేషన్ పార్కింగ్‌లలో సైతం మామూళ్ల దందా
- లాంగ్ స్టాండింగ్ సిబ్బంది పనితీరుపై మండిపాటు
- ఉన్నతాధికారులు దృష్టిసారించాలనే డిమాండ్లు...

పీపుల్స్‌డైరీ
ప్రతినిధి వరంగల్

వరంగల్ నగరంలో ట్రాఫిక్ సిబ్బంది, అధికారుల ఆగడాలు రోజురోజుకు పేట్రేగిపోతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎందెందు వెదికినా అందందు వారు వేలు పెట్టని చోటు కన్పించడం లేదు. ముఖ్యంగా ఎక్కడ విన్నా ట్రాఫిక్ విభాగంలోని 'ఆ నలుగురు' వసూళ్లలో తోపులుగా మారిపోయారనే చర్చ జరుగుతోంది. అందరి నోటి నుంచి ఈ నలుగురి పేర్లే బాగా విన్పించడం చర్చకు దారితీస్తోంది. ముఖ్యంగా ఏ ఒక్కరిని.... ఏ వ్యాపారాన్ని వదలకుండా బెదిరిస్తూ జేబులు నింపుకుంటున్నట్టు సమాచారం. క్రషర్ రెడీ మిక్స్, ఇసుక డంప్, ఇటుక బట్టీలు, మద్యం దుకాణాలు, షాపింగ్ కాంప్లెక్స్ మాల్స్, బస్ స్టాండ్ పార్కింగ్, రైల్వే స్టేషన్ పార్కింగ్, ట్రాన్స్పోర్ట్ కంపెనీలు.... ఇలా చెప్పుకుంటూ పోతే చిన్నవి పెద్దవి అని కాకుండా అన్నింటిలో వీరి చేతివాటం బాగానే ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. ఏకంగా గత కొన్నేండ్లుగా వరంగల్ నగరం ట్రాఫిక్ విభాగంలో పాతుకు పోయినట్టు తెలిసింది. బార్ షాప్‌లు ఒకరైతే క్రషర్ ఇటుక ఇసుక బట్టీలు మరొకరు... షాపింగ్ కాంప్లెక్స్ మాల్స్ ఒకరు ఐతే బీట్ బజార్ బట్టల బజార్ వ్యాపార సముదాయాలు మరొకరు (మిగతా 2లో...)

## బస్ పాస్ రేట్ల పెంపు


- టీజీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు బిగ్ షాక్..
- సామాన్యుల జేబుకు చిల్లు



పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలంగాణ ఆర్టీసీ అధికారులు ప్రయాణికులకు షాక్ ఇచ్చారు. బస్ పాస్ ధరలను భారీగా పెంచారు. గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ బస్‌పాస్ ధరలను ఏకంగా 20 శాతం పెంచారు. నేటి నుంచి కొత్త బస్ పాస్ ధరలు అమల్లోకి వస్తాయని ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం రూ.1150 ఉన్న ఆర్డీనరీ బస్ పాస్ ధరను రూ.1400కు పెంచారు. ప్రస్తుతం (మిగతా 3లో...)

## శ్రీ చైతన్య పాఠశాలలో అశ్లీల 'క్రాంతి'

- ఆన్‌లైన్ తరగతుల పేర విద్యార్థినిలకు అసభ్యకర మెస్సేజ్‌లు
- ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాలు



2వ పేజీలో..

## పోలీసు వాహనం పేల్చివేత



- ఛత్తీస్‌గఢ్‌లో పంజా విసిరిన మావోయిస్టులు..
- అడిషనల్ ఎస్పీ మృతి
- మరికొంతమంది జవాన్లకు తీవ్ర గాయాలు
- అప్రమత్తమైన పోలీసు బలగాలు
- అడవుల్లో ముమ్మరంగా గాలింపులు

2వ పేజీలో..



# వసూళ్లలో తోపులు!

(మొదటి పేజీ తరువాయి)

ఇలా పంచుకుని మరీ దోచుకు తింటున్నట్టు తెలిసింది. ఇక భారీ వాహనాలు సిటీలోకి ఎంట్రీ కావాలన్నా వీరి అనుమతి తప్పని సరి అంటూ ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇలా అనునిత్యం ఏదో రూపంలో వేల రూపాయలు కూడగడుతున్నట్టు సమాచారం. ఇక నెలకు లక్షల్లో దండుకుంటూ దర్జాగా కాలం వెళ్లదీస్తున్నారు. వీరి విధులు ఏంటో ఎక్కడ నిర్వర్తించాలి అనేది మాత్రం వీరే నిర్ణయం తీసుకుంటున్నారంటే అధికారులు అంత చొరవ చూపిస్తున్నారని తెలుస్తుంది. నలుగురిలో ఒక్కొక్కరిది ఒక్కో నైపుణ్యం. వచ్చిన సంపాదనతో వడ్డీలకు నడుపుతూ బహుళ అంతస్తులు, భూములు కొనుగోలు చేయటం, సిబ్బంది మధ్యలో విబేధాలు పెంచటం... సఖ్యత కోల్పోయేలా చేస్తూ అధికారులను మచ్చిక చేసుకోవటం లాంటి చర్యలకు ఒడిగడుతున్నట్టు తెలుస్తోంది. ఇందులో ఒకరు ఉదయం మొదలైందంటే మద్యం దుకాణాల్లో మద్యం సేవిస్తూ వసూళ్లకు పాల్పడుతూ రాత్రి వరకు ఆ వీధుల్లోనే వెలగబెట్టటం... గుట్టు చప్పుడు కాకుండా షాపింగ్ కాంప్లెక్స్ ల వద్ద వ్యాపార వాణిజ్య సముదాయాల వద్ద వసూళ్లు చేస్తూ మరొకరు ఇలా లక్షల్లో దండుకున్నారని కొంత మంది బాధితులు వాపోయారు. ఇటుక బట్టీలు, డంపింగ్ యార్డులు, రెడీ మిక్స్ ప్లాంట్ వ్యాపారులు నెల తిరిగే లోపు వీరి ఖాతాలో మామూళ్లు జమ కావాల్సిందే. ఇలా కొంత మంది సిబ్బంది కొన్నేండ్లుగా పాతుకు పోయి ఇలాంటి వాటికి ఒడిగడుతూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇక న్యాయస్థానంలో మద్యం సేవించి పట్టు బడ్డ వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కోర్టు సిబ్బందిది మరో స్టైల్. జరిమానా నిర్ణయించేది వీరే. వసూలు చేసి చలానా రసీదు ఇవ్వకుండా తిప్పి పంపించేది వీరే. న్యాయ స్థానంలో ఏకంగా జిరాక్స్ సెంటర్ ఏర్పాటు చేసుకుని బాధితుల వద్ద నుండి తీసుకున్న నగదు లావాదేవీలు అక్కడినుండే జరుగుతాయని సమాచారం. ఇలాంటి అక్రమాలకు పాల్పడుతూ అందిన కాడికి దండిగా దండుకుంటూ వ్యాపారాల పేరిట, వాహనదారుల పేరిట, వ్యాపార సముదాయాల పేరిట దోపీలకు పాల్పడుతున్న ట్రాఫిక్ సిబ్బందిపై... ఒకే దగ్గర విధులు వెలగబెడుతున్న వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు



### ట్రాఫిక్ విభాగంపై కమిషనర్ ప్రత్యేక దృష్టి ?

వరంగల్ ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సిబ్బంది పై వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిసింది. లాంగ్ స్టాండ్ ఉద్యోగులు యేండ్ల తరబడి ఒకే దగ్గర విధులు నిర్వహిస్తూ అక్రమ సంపాదనకు ఒడిగడుతున్న వారి వివరాలు సేకరిస్తున్నట్టు.. నిజాలు నిర్ధారణ ఐతే వరంగల్ పోలీస్ కమిషనర్ చర్యలు తీసుకోనున్నారని విశ్వసనీయ సమాచారం

# పోలీసు వాహనం పేల్చివేత

- భత్తీస్‌గఢ్‌లో పంజా విసిరిన మావోయిస్టులు..
- అడిషనల్ ఎస్పీ మృతి
- మరికొంతమంది జవాన్లకు తీవ్ర గాయాలు
- అప్రమత్తమైన పోలీసు బలగాలు
- అడవుల్లో ముమ్మరంగా గాలింపులు

పీపుల్స్‌డైరీ-క్రైం బ్యూరో : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో మావోయిస్టులు పోలీస్ వాహనాన్ని పేల్చేశారు. దోంద్రా సమీపంలో ఐఈడీతో వాహనాన్ని పేల్చగా.. అడిషనల్ ఎస్పీ ఆకాష్ రావు అక్కడికక్కడే మృతి చెందారు. డీఎస్పీ, సీఐ సహా మరికొంత మంది పోలీసులు తీవ్ర గాయాల పాలయ్యారు. క్షతగాత్రులను దగ్గర్లోని ఆస్పత్రికి తరలించగా.. ప్రస్తుతం వీరంతా అక్కడే చికిత్స పొందుతున్నారు. మరోవైపు ఈ దారుణానికి పాల్పడ్డ మావోయిస్టులను పట్టుకునేందుకు బలగాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. సుక్మా జిల్లాను మొత్తం జల్లెడ పడుతున్నాయి. మావోయిస్టుల దుర్మార్గపు దాడికి మరోసారి చత్తీస్‌గఢ్ రాష్ట్రం వేదికైంది. ముఖ్యంగా మావోయిస్టులు చేసిన ఐఈడీ పేలుడు దాడిలో అడిషనల్ ఎస్పీ ఆకాష్ రావు గిరిపుంజే ప్రాణాలు కోల్పోయారు. అలాగే డీఎస్పీ, సీఐ సహా మరికొంత మంది పోలీసులు అధికారులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం గుర్తించిన స్థానికులు వెంటనే వీరిని స్థానిక ఆస్పత్రికి తరలించగా.. ప్రస్తుతం వీరంతా చికిత్స పొందుతున్నారు. మరోవైపు ఈ దారుణానికి పాల్పడ్డ మావోయిస్టులను పట్టుకునేందుకు సైనిక బలగాలు తీవ్రంగా గాలిస్తున్నాయి.

ఛత్తీస్‌గఢ్‌లోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతమైన సుక్మా జిల్లాలో మంగళ వారం ఉదయం దారుణ ఘటన చోటుచేసుకుంది.



ముఖ్యంగా జూన్ 10వ తేదీన మావోయిస్టులు బంద్‌కు పిలుపును ఇవ్వగా.. పోలీసు బలగాలు అప్రమత్తం అయ్యాయి. ఈక్రమంలోనే ఆదివారం రోజు మావోయిస్టులు చిక్వార్ గూడ వద్ద పొక్లెయిన్‌ను దహనం చేశారు. దీంతో ఆ ప్రాంతానికి వెళ్లేందుకు కాంటా-ఎరబోరా మార్గంలో ఏఎస్పీ ఆకాశ్ రావ్.. మిగతా సిబ్బందితో కలిసి బయలు దేరారు. ఉదయం 9.30 గంటల ప్రాంతంలో.. నక్సలైట్లు పాతిన ఐఈడి బాంబు పేలడంతో అడిషనల్ ఎస్పీ ఆకాష్ రావు గిరిపుంజే అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అలాగే డీఎస్పీ, సీఐ సహా మరికొంత పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. అయితే విషయం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మరోవైపు అంబులెన్సుల ద్వారా గాయపడిన వారం దినీ కొంటా ఆస్పత్రికి తరలించారు. పొలంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. అయితే గస్తీ కాస్తున్న బృందాన్ని లక్ష్యంగా చేసుకొని.. మావో యలు పొక్లెయిన్‌ను కావాలనే దహనం చేసిన వారిని ఉచ్చులోకి లాగినట్లు అధికారులు భావిస్తున్నారు. మరోవైపు పేలుడు జరిగిన ప్రదేశాన్ని ఇప్పటికీ సెక్యూరిటీ బలగాలు చుట్టుముట్టాయి. దాడి చేసిన నక్సలైట్లు అక్కడక్కడే ఉండొచ్చని కూడా భావించి గాలింపును కొనసాగిస్తున్నాయి. రాష్ట్ర డిప్యూటీ సీఎం విజయ్ శర్మ ఈ దాడిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దాడి పక్కాగా ప్రణాళికా బద్ధంగానే జరిగిందని తాము భావిస్తున్నట్లు చెప్పారు. అలాగే జవాన్లకు జరిగిన ఈ ఘోర ఘటనపై విచారణ జరుగుతోందన్నారు. నక్సల్స్ దాడులపై ప్రభుత్వం కఠినంగా స్పందిస్తుంది అని తెలిపారు. అలాగే ఛత్తీస్‌గఢ్ ఉపముఖ్యమంత్రి విజయ్ శర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఒక ధైర్యవంతుడైన అధికారి మన మధ్య లేరు. ఆయన సేవలకు ప్రభుత్వం ఎప్పటికీ కృతజ్ఞతలు చెబుతుంది. బాధిత కుటుంబానికి అన్ని విధాలా మద్దతు అందిస్తాం," అని ఆయన ప్రకటించారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

భీమదేవరపల్లి జూన్ 9 (పీపుల్స్ డైరీ) : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో ఇందిరమ్మళ్ల లబ్ధిదారుల గృహ నిర్మాణానికి మండల అభివృద్ధి అధికారి వీరేశం,కాంగ్రెస్ నాయకులు సోమవారం భూమి పూజ చేశారు. వంగర గ్రామంలోని లబ్ధిదారులైన మర్రి నీలిమ, ఆషాడపు రోహిని, కాల్వ పరమేశ్వరి, జంగలక్ష్మి, బొల్లి రాధ, మాట్ల మమత, గజ్జల అనిత, కాల్వ లక్ష్మి, మర్రిపెల్లి భారతి, మెరుగు మౌనిక, శివరాత్రి రజితలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా సోమవారం రోజున వారి ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో వీరేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలను ఎంపిక చేసి, నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటిని నిర్మించే ఇందిరమ్మ ఇంటిని (మోడల్ గృహాన్ని) లబ్ధిదారులకు చూపించడం జరిగింది. అర్హులైన లబ్ధిదారులు ఇదే







తరహాలో ఇంటిని నిర్మించుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పేదల కలను సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పేదల పక్షపాతిగా నిలుస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన సాగుతుందన్నారు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తూ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రజల్లో సంతోషాన్ని నింపడమే తమ ఆశయమని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్న%బా%ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వీరేశం, వంగర గ్రామ కార్యదర్శి వినయ్ కిరణ్, హుస్నాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు గజ్జెల సురేష్, వంగర గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఒల్లాల రమేష్, మాజీ సర్పంచులు ఆర్. వెంకటరెడ్డి, కందరమేష్, హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచార్జ మాట్ల వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు నల్ల సతీష్ రెడ్డి,శ్రీరామోజు మొండయ్య, చెప్పాల తిరుపతిరెడ్డి, చెప్పాలా చంద్రారెడ్డిఆవుల రాజయ్య, నల్ల గోని తిరుపతి, కాల్వ సంపత్,మర్రి విక్రమ్, కాల్వా ఐలయ్య, మరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కల నెరవేరుతుంది

- కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేదవారికి పీద్దపీట
- తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధికార ప్రతినిధి గరిసెల సురేందర్ ముదిరాజ్
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ భూమి పూజ

గుండ్ల పోచంపల్లి, జూన్ 09 (పీపుల్స్ డైరీ) : గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని గౌడవల్లి లోని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న, ఇందిరమ్మ ఇండ్ల పథకం సోమవారం నాడు, తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం అధికార ప్రతినిధి, గ్రామ మాజీ సర్పంచ్ గరిసెల సురేందర్ ముదిరాజ్,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణారెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్.వినోద్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులుపాలకుర్తి మురళి గౌడ్,సింగిరెడ్డి రఘుపతి రెడ్డి,దాసరి శారద శంకర్ యాదవ్,శంకూరి హరి శంకర్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోరని భగవాన్ దాస్,ఎల్.రవీందర్ గౌడ్,పూజారి వేణుగోపాల్, మున్సిపల్ అధికారులు మైపాల్ రెడ్డి,జైపాల్ రెడ్డి,గుండ్ల పోచంపల్లి మున్సిపల్ హౌసింగ్ ఏఈ సిమల తో కలిసి,గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు భూమి పూజచేసి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గరిసెల సురేందర్ ముదిరాజ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు మాట్లాడుతూ,ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నారని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ లో,అర్హులైన



వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినందుకు, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి,నిరంతరం ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా నిరంతరం కృషి చేస్తున్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. పేదల కోసం ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. పేదల కళ్ళల్లో ఆనందాన్ని నింపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.. మున్సిపల్ పరిధిలో అర్హులైన వారందరికీ, ఇందిరమ్మ ఇండ్లు దశలవారీగా మంజూరు అవుతాయని, ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది అని తెలిపారు.

# మరో కీలక అడుగు..

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యానికి కీలక అడుగు పడనుంది. ఈ బృహత్తర ప్రణాళిక కోసం అధికారులు ఇప్పటికే ఒక సమగ్ర కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు, ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) లోని కొన్ని గ్రామాలకు రోజుకు 550 ఎంజీడీ (మిలియన్ గ్యాలన్స్ పర్ డే) నీటిని వాటర్ బోర్డు సరఫరా చేస్తోంది. నగర జనాభా పెరుగుదల, వేగవంతమైన పట్టణీకరణ, రియల్ ఎస్టేట్ రంగంలో వస్తున్న వృద్ధి నేపథ్యంలో తాగునీటి అవసరాలు అనూహ్యంగా పెరిగాయి. ఈ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ట్రిపుల్ ఆర్ వరకు జల సరఫరాను విస్తరించడం అత్యవసరం. త్వరలో గోదావరి రెండు, మూడో దశ పనులు పూర్తయితే.. రోజుకు అదనంగా 160 ఎంజీడీల నీరు అందుబాటులోకి రానుంది. ఈ అదనపు నీటిని ట్రిపుల్ ఆర్ పరిధిలోని గ్రామాలకు సరఫరా చేసేలా అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇప్పటికే ట్రిపుల్ ఆర్ వరకు ఉన్న ప్రాంతాలను ప్రభుత్వం అర్బన్ కోర్ ఏరియాగా అభివృద్ధి చేస్తుండటంతో, ఆయా ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం గణనీయంగా పుంజుకుంటోంది. భూముల విలువలు కూడా పెరుగుతున్నాయి. వాటర్ బోర్డు పరిధి పెరగడం వల్ల ఈ ప్రాంతాల్లో కొత్త నిర్మాణాలు చేపట్టేవారికి అవసరమైన జల వసతిని సులభంగా అందించవచ్చు. అంతే కాకుండా.. ఇప్పటికే ఆర్ఆర్ఆర్ పరిధిలో స్థలం ఉన్న వారు కొత్తగా నిర్మాణాలను చేపట్టే అవకాశం ఎక్కువగా ఉంది.

నూతన డిమాండ్లు

ప్రస్తుతం వాటర్ బోర్డు పరిధి 1450 చదరపు కిలోమీటర్లు కాగా, ట్రిపుల్ ఆర్ వరకు విస్తరిస్తే మరో 2500 చదరపు కిలోమీటర్ల వరకు పెరిగే అవకాశం ఉంది. ఈ విస్తరణతో వాటర్ బోర్డుకు రోజుకు సుమారు 750 ఎంజీడీల నీటిని సరఫరా చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఈ విస్తృతమైన డిమాండ్‌ను తీర్చడానికి అవసరమైన మౌలిక వసతులు, పైప్‌లైన్ల నిర్మాణం, పంపింగ్ స్టేషన్ల ఏర్పాటు వంటి బృహత్తర పనులను చేపట్టాల్సి ఉంటుంది. ఈ ప్రాజెక్టు కేవలం తాగునీటిని అందించడమే కాకుండా, పారిశ్రామిక, వాణిజ్య అవసరాలను కూడా తీరుస్తుంది, తద్వారా రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దోహదపడుతుంది.

జల వనరుల పంపిణీలో సమర్థవంతమైన నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ కూడా కీలకమైన అంశాలు. భవిష్యత్తులో నీటి కొరతను నివారించడానికి, వర్షపు నీటిని సేకరించడం, భూగర్భ జలాలను పెంపొందించడం, వ్యర్థ జలాల శుద్ధి వంటి సుస్థిర పద్ధతులపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ట్రిపుల్ ఆర్ వరకు వాటర్ బోర్డు విస్తరణతో హైదరాబాద్ భవిష్యత్ వృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు బలమైన పునాదులు పడతాయని అంచనా వేస్తున్నారు. ఈ చర్యలు తెలంగాణ ప్రభుత్వ దూరదృష్టిని, ప్రజల సంక్షేమం పట్ల నిబద్ధతను స్పష్టం చేస్తాయి.

# అది ఒక్కరి నిర్ణయం కాదు...

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రానికి నీళ్లు రావాడం కోసం ప్రాజెక్ట్ నిర్మాణానికి మహారాష్ట్ర అభ్యంతరాలు చెప్పడంతో ముందుకు వెళ్లే సాధ్యం కాని పరిస్థితుల్లో పెండింగ్‌లో ఉన్న ప్రాణహిత ప్రాజెక్ట్‌పై నిర్ణయం కోసం కమిటీని ఏర్పాటు చేసినట్లు కమిషన్‌కు తెలిపారు. కాగా, ఆ ప్రాంతంలో ప్రాజెక్ట్ సాధ్యం కాదని కమిటీ నివేదిక ఇచ్చిందని, అలాగే నీటి లభ్యత లేదని సీడబ్ల్యూసీ కూడా నివేదిక ఇచ్చిందని, అలాగే ఎక్స్‌పర్ట్ కమిటీ కూడా కీలకమైన ఆదేశాలు ఇచ్చిం దని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆ స్థలాన్ని మార్చి తుమ్మిడి హట్టి నుంచి మేడిగడ్డకు మార్చాలని... మూడు బ్యారేజీలు నిర్మించాలని టెక్నికల్ కమిటీ ఇచ్చిన నివేదిక మేరకే ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని చెప్పారు. మంత్రుల సబ్ కమిటీ ఏర్పాటు తో పాటుగా పలు అంశాల పైన కమిషన్ ప్రశ్నలు సంధించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి తుమ్మిడి హట్టి నుంచి మేడిగడ్డకు మార్చా మని హరీష్ చెప్పినట్లు సమాచారం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే... రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని సీడబ్ల్యూసీ చెప్పినట్లు వివరించారు. సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచామని చెప్పారు. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదని హరీష్ వెల్లడించారు. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు, అధికారులు అనేక సార్లు భేటీ అయినట్లు వివరించారు. వ్యాప్కోస్ నివేదికల ఆధారం గా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించామని చెప్పారు. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు కూడా రిపోర్టులు ఇచ్చారని పేర్కొన్నారు. లొకేషన్ మార్పు అంశం పూర్తిగా టెక్నికల్, టెక్నికల్ రిపోర్టులు ఆధారంగా మార్పు జరిగిందన్నారు. బ్యారేజీలు, ప్రాజెక్టుల లొకేషన్స్ మారడం ఇప్పుడు కొత్తేమీ కాదు. గతంలో నాగార్జున సాగర్, కాంతనపల్లి లాంటి ప్రాజెక్టులు లొకేషన్‌లు మారాయని హరీష్ చెప్పినట్లు సమాచారం.

# భట్టికి హెూంశాఖ?

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం ఆర్థిక శాఖను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖను ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. భట్టి ఆర్థిక శాఖతో పాటు విద్యుత్, ఉత్తమ్ సివిల్ సప్లయ్ శాఖతో పాటు భారీ నీటి పారుదల శాఖలను పర్యవేక్షిస్తున్నారు. ఈ శాఖల మార్పులతో పాటుగా.. సీఎం రేవంత్ రెడ్డి వద్దే ఉన్నహెూం, మున్సిపల్, విద్యా శాఖ, ఇతర కీలక శాఖల కేటాయింపులపైనా ఢిల్లీలో చర్చించే అవకాశముంది.

పార్టీ వర్గాల సమాచారం ప్రకారం.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హెూం శాఖ ఇచ్చే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. అలాగే శ్రీధర్‌బాబుకు ఐటీతో పాటు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఇతర కీలక శాఖలు కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో ఐటీ శాఖ ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రస్తుతం హెూం, మున్సిపల్ సీఎం వద్దే ఉన్నాయి. కొత్తగా మంత్రివర్గంలోకి వచ్చిన వారికి కూడా ప్రాధాన్యతతో కూడిన శాఖలు దక్కే అవకాశం ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన తర్వాత శాఖల కేటాయింపుపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ కేబినెట్ మంత్రుల మార్పులు ప్రభుత్వ పనితీరుపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి మరి.

# శ్రీ చైతన్య పాఠశాలలో అశ్లీల 'క్రాంతి'


- ఆన్‌లైన్ తరగతుల పేర విద్యార్థినిలకు అసభ్యకర మెస్సేజ్‌లు
- ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాలు

పీపుల్స్‌డైరీ-వరంగల్ ప్రతినిధి : వరంగల్ శ్రీ చైతన్య పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడు విద్యార్థిని చరవాణికి అశ్లీల మెసేజ్‌లు పంపుతూ అడ్డంగా దొరికిపోయాడు. ఆన్‌లైన్ తరగతులు అంటూ విద్యార్థులకు అసభ్యకర మెసేజ్‌లు పెడుతూ ఇబ్బందులకు గురి చేసాడని పాఠశాల వద్ద విద్యార్థిని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. సోమవారం జరిగిన ఈ సంఘటనతో విద్యార్థి లోకం భగ్గుమంది. పాఠాశాలలు పునః ప్రారంభం సమయంలో ఇలాంటి సంఘటనలు జరగటం పై విద్యార్తి సంఘాలు మండిపడ్డాయి. ఉపాధ్యాయుడు క్రాంతిపై చర్యలు తీసుకోవాలంటూ పాఠశాల ఎదుట నిరసన వ్యక్తం చేసారు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు ఇలాంటి వాటికి ఒడికడితే పాఠశాల యాజమాన్యాలను నమ్మి ఎలా చదువులకు పంపాలని తల్లి



తండ్రులు ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ విద్యార్థులు భయాందోళనకు గురికావాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. ఇలాంటి ఉపాధ్యాయుడిపై పాఠశాల యాజమాన్యం, విద్యా శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## బడిబాట కరపత్రాల ఆవిష్కరణ




**కేసముద్రం, జూన్ 9,(పీపుల్స్ డైరీ) :** మండలంలోని అర్పణపల్లి గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాల అర్పణపల్లి లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బడిబాటకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులు నమోదుకు గ్రామస్తులు అందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థుల కొరకు ఉచిత పాఠ్య పుస్తకాలు,యూనిఫామ్ నోట్ బుక్స్ కూడా అందిస్తున్నదని అన్నారు.అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం నుండి కృత్రిమమేధా ఆధారిత బోధనను కూడా ప్రభుత్వ పాఠశాల ల్లో ప్రవేశపెడుతున్నదని కావున అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎండి.హసీనా, పాఠశాల ఉపాధ్యాయులు ఎన్. నర్సింహారాజు, ఎం.నరసింహ స్వామి,యూ. ప్రణయ్ కుమార్, బి.సురేష్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిజమైన లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు రాకపాయే





**మహబూబాద్, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని లక్ష్మీపురం తండాలో పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంలో అన్యాయం జరుగుతుందని నిజమైన లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో జరుగుతున్న అన్యాయం పూరి గుడిసెలలో సిమెంట్ రేకుల ఇళ్లలో నివసిస్తున్న ధరావత్ జానకి భర్త పాండు, ఈ కుటుంబం వారికి గ్రామంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లు కమిటీ సభ్యులు వారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని ఉన్నపురి గుడిసెలు పీకించారని ఇందిరమ్మ ఇల్లు రాకపోవడంతో ఇప్పుడు చెట్టు కింద నివాసం ఉంటున్నారని వాళ్ళకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయింది అయినా వాళ్ళకి ఇందిరమ్మా కమిటీ సభ్యులు మరియు కార్యదర్శి కలసి ఇల్లు ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఉన్న పది మందిలో తొమ్మిది మందికి మంజూరు పత్రాలు ఇచ్చి తనకు ఇవ్వడం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని ఈ విషయాన్ని వెంటనే ప్రభుత్వం స్పందించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని గ్రామ నాయకులకు, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఇల్లు మంజూరు చేసి మాలాంటి పేదవారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట గ్రామసభ విజయవంతం




**వరంగల్ జూన్ 9 (పీపుల్స్డైరీ) :** వరంగల్ నగరంలోని 26వ డివిజన్ లో సోమవారం రోజున ప్రభుత్వ ఉన్నత పాఠశాల లక్ష్మీపురం మరియు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లక్ష్మీపురం ఆవాసంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ గంప అశోక్ కుమార్, 26వ డివిజన్ కార్పొరేటర్ బాల్నే సురేష్ హాజరై బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపితం చేయడానికి తమ వంతు సహకారం అందిస్తారని తెలియజేశారు అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫార్మ్ మధ్యాహ్న భోజనం వారానికి మూడుసార్లు గుడ్లు, రాగి జావా అందిస్తున్నారని తప్పకుండా మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తెలియజేశారు వరంగల్ ఎంఈఓ గంప అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తే మీకు దాదాపుగా నాలుగు నుండి ఐదు లక్షల రూపాయలు ఆదా అవుతాయని అలాగే మీ పిల్లలు మానసికంగా శారీరకంగా చాలా దృఢంగా తయారవుతారని తెలియజేశారు. కార్యక్రమంలో ఉన్నత ప్రాథమిక పాఠశాలల హెడ్మాస్టర్లు జీ లక్ష్మయ్య ఎస్ బాలావర్ధి రాజు ఏఏపిసి చైర్పర్సన్లు చింతల సరోజన మట్టేవాడ పద్మావతి ఆర్ పి పద్మశ్రీ రాణి రమ మరియు జన్ను జీవన్ కుమార్ ఉపాధ్యాయులు బక్కి వీర సాయి ప్రసాద్, గులాబ్ సింగ్ మధుకర్, రాజ్యలక్ష్మి శారద జ్యోతి, పాష , శ్రీవాణి, రవి కే జ్యోతి గుండు సురేష్ మరియు మెప్మా సిబ్బంది ఎం డి ఎం వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ పాల్గొనడం జరిగింది.

## సైకాలజీలో కె. రాధకు డాక్టరేట్



**వరంగల్ (పీపుల్స్డైరీ) :** వరంగల్లోని లాల్ బహదూర్ బీ.ఈ.డి. కళాశాలకు చెందిన సీనియర్ అధ్యాపకురాలు కె. రాధకు మధ్యప్రదేశ్ భోపాల్ కు చెందిన మానస సరోవర్ గ్లోబల్ యూనివర్సిటీ సైకాలజీ విభాగం డాక్టరేట్ ప్రధానం చేసింది. డాక్టర్ కె. రాధ 2021 లో ప్రవేశ పరీక్ష ద్వారా పీ.హెచ్.డి లో ప్రవేశం పొందారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. రంజిత్ కుమార్ పర్యవేక్షణలో "ఎఫికసి ఆఫ్ కౌన్సిలింగ్ ఇంటర్వెన్షన్ ఫర్ రెడ్యూసింగ్ సైకో సోషల్ ఇష్యూస్ విత్ స్పెషల్ రెఫరెన్స్ టు టీనేజర్స్" అనే అంశంపై పరిశోధనాత్మక గ్రంథాన్ని సమర్పించారు. తన పరిశోధనలో టీనేజర్స్ ఎదుర్కొనే సమస్యలు, వారి సామాజిక, మానసిక సర్దుబాటు గూర్చి వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధ మాట్లాడుతూ నేటితరం యువతకు కౌన్సిలింగ్ అత్యంత ముఖ్యమని వారి మానసిక ఎదుగుదలకు ఒత్తిడి నియంత్రణకు పాఠశాల స్థాయి నుండే కౌన్సిలింగ్ అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకోసం లాభాపేక్ష లేకుండా తన వంతు కృషి చేస్తానని డాక్టర్ రాధ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ గోపాలచార్యులు, సెక్రటరీ బి. ఎన్. రాజేశ్వర్, కళాశాల చైర్మన్. బి. శ్యాంసుందర్, సెక్రటరీ ప్రేమ్ కుమార్ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ సూర్య కుమార్,ఓ .జి ఏ. మెంబర్ ఓయూ ప్రొఫెసర్ డాక్టర్ బి. రాజ్ కుమార్, ప్రముఖ జ్యోతిష్య పండితులు డాక్టర్. కాలేశ్వరం సుమన్ శర్మ,తోటి సిబ్బంది, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి దశల వారిగా ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తాం..

- ఇల్లు మంజూరు అయిన వాళ్ళు దసరా, దీపావళి నాటికీ గృహ ప్రవేశం చేయాలి...
- లబ్ధిదారులు ఎవరికీ డబ్బులు చెల్లించొద్దు
- నేరుగా 4విడతలో 5లక్షలు జమ అవుతాయి
- నా గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ కడుపులో పెట్టుకొని చూసుకుంటా
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హసన్పర్తి, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** పేదవారి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో హన్మకొండ అంబేడ్కర్ భవన్ నందు వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని 1, 2, 3, 43, 44, 45, 46, 55, 56, 64, 65, 66 డివిజన్ల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సుమారు 750 మందికి మంజూరు పత్రాలను మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అందజేశారు. అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు....

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 4 విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 20వేల దరఖాస్తులు వస్తే 8వేల మందిని అర్హులుగా గుర్తించారాని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరైనా డబ్బులు ఇచ్చనట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని కచ్చితంగా జైలు పంపిస్తా అన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు.. అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు..

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, హౌసింగ్ డిఈ, ఇతర అధికారులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వాన్ని బదనాం చేస్తే ఊరుకునేది లేదు

- విలేకరుల సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పరిస్కారం
- ముఖాముఖిలో రాష్ట్ర యువజన నాయకుడు సూర్య



మంగపేట జూన్ 9 (పీపుల్స్ డైరీ): ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఏ విధంగా పేద ప్రజలకు అందుతున్నాయనే విషయాలు తెలుసుకునేందుకు మంగపేట మండల కేంద్రంలో విలేకరుల ఇష్టాగోష్టి సమావేశంలో రాష్ట్ర యువజన నాయకుడు కుంజా సూర్య పాల్గొని సంక్షేమ పథకాల అమలు గురించి చర్చిస్తూ నెలకొన్న సమస్యలను స్థానిక విలేకరులు అడిగి తెలుసుకున్నారు. కొన్ని గ్రామాలలో సంక్షేమ పథకాలు ఇప్పిస్తామని కొంత అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయని అటువంటి చర్యలకు ఎవరు పాల్పడ్డా ఉపేక్షించేది లేదన్నారు పార్టీని, ప్రభుత్వాన్ని బదనాం చేసే పనులు చేస్తే చర్యలు తప్పవన్నారు. ప్రస్తుతం మంజూ రైన లిస్టులో పేరు రాని లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవ సరం లేదని మరో విడతలో తప్పకుండా అవకాశం వస్తుందన్నారు. తాను ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఏ సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకు వస్తే అధిష్టానంతో మాట్లాడి పరిష్కరిం చేందుకు కృషి చేస్తానన్నారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలపై స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలోనే పరిష్కారం దిశగా ప్రయత్నిస్తానన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిరంతరం పనిచేయడం అభినందనీయమన్నారు ఈ ప్రజా ప్రభుత్వం ద్వారానే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు ఈ కార్యక్రమంలో మల్లూరు దేవస్థానం కమిటీ చైర్మన్ సురేష్, జిల్లా కమిటీ సభ్యులు అయ్యోరి యాణయ్య, కోడం బాలకృష్ణ,వెంగళ బుచ్చిరెడ్డి, పూజారి సురేంద్రబాబు, మీడియా ఇంచార్జి కర్రి నాగేంద్రబాబు, ఆకుతోట వెంకన్న, బండా జగన్ మోహన్ రెడ్డి, పల్లికొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**వరంగల్ (పీపుల్స్డైరీ) :** వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు షీ టీమ్స్ సిఐ సుజాత కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాలలో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాల పై విద్యార్థిని విద్యార్థులకు సోమవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా షీ టీమ్స్ మహిళ సిఐ సుజాత మాట్లాడుతూ షీ టీమ్స్, సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని ప్రతి పాఠశాల కళాశాలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలనీ. సైబర్ నేరగాళ్ల వలన మోసాలకు గురి కావద్దనీ. బ్యాంక్ ఖాతా డెబిట్ కార్డు ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దన్నారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలన్నారు. వేధింపులపై డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే వరంగల్ షీ టీం ఫోన్ నెంబర్ 8712685142 కి సమాచారం ఇస్తే వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దని ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించొద్దని సుజాత పేర్కొన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన తేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్ వర్డ్ పెట్టుకోవాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడోసారి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ధరవత్ తిరుపతి నాయక్

**హుస్నాబాద్, జూన్ 09 (పీపుల్స్ డైరీ) :** బంజారా ప్రజల కోసం కృషి చేస్తున్న ధరావత్ తిరుపతి నాయక్ కు మూడోసారి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక చేసిన సందర్భంగా హుస్నాబాద్ గిరిజన సంఘానాయకులు హర్షం వ్యక్తం చేశారు. నేడు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా మూడోసారి ఎన్నిక ప్రకటించిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ సభావత్ రాములు నాయక్ ప్రకటించడాన్ని కృతజ్ఞతలు తెలియజేస్తూ గిరిజన సంఘాల పక్షాన హర్ష వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన ధారావత్ తిరుపతి నాయక్ మాట్లాడుతూ బంజారా ప్రజలు ఒకే భాష ఒకే సంస్కృతి ఉన్నప్పటికీ వివిధ రాష్ట్రాల్లో ఎస్సీలుగా, బీసీలుగా, ఓసీలుగా ఉన్నారని వారి కోసం ఒకే జాతి ఒకే భాష ఒకే రిజర్వేషన్ దేశంలో ఉన్న బంజారాలందరినీ గిరిజనులు గా గుర్తించాలని అందుకోసం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఎనలేని కృషి చేస్తుందని నేను కూడా వారికి తోడుగా ముందుండి పోరాడుతానని అన్నారు. ఇంకా తండాల్లో ఉన్న గిరిజనులు కనీస సౌకర్యాలు లేక అభివృద్ధి కి నోచుకోక యువకులకు ఉద్యోగాలు లేక ఉన్నారని వారి అభివృద్ధి కోసం పోరాటం చేసారు.




## మానవత్వాన్ని చాటుకున్న నీలం మధు ముదిరాజ్



హుస్నాబాద్, జూన్ 9 (పీపుల్స్ డైరీ) : హుస్నాబాద్ మండలం పోతారం (S) గ్రామంలో 15 ను రోజుల క్రితం పోలు హరీష్ ముదిరాజ్ అనారోగ్య సమస్యలతో మృతి చెందగా ఈ విషయాన్ని హుస్నాబాద్ ఎన్ ఏం ఆర్ సోషల్ మీడియా టీమ్ తెలుసుకొని మెదక్ కాంటస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ కి తెలపగా నిరుపేద కుటుంబానికి చెందిన పోలు హరీష్ కుటుంబానికి నీలం మధు ముదిరాజ్ స్పందించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించడం జరిగింది. ఆ ఆర్థిక సహాయాన్ని హుస్నాబాద్ నియోజకవర్గం ఎన్ ఏం ఆర్ సోషల్ మీడియా ఇన్చార్జ్ జనవేని శ్రీనివాస్ ముదిరాజ్ హుస్నాబాద్ మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ దొంతర వేణి శ్రీనివాస్ ముదిరాజ్ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న నీలం మధు ముదిరాజ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతారం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సున్నపు రమేష్ ముదిరాజ్, సుంకరి ప్రదీప్ ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, కేశవేణి రమేష్ ముదిరాజ్,మేడవేణి ఆంజనేయులు ముదిరాజ్, పినికాసి పరుశరాములు, సున్నపు నాగయ్య, గంగరవేణి వీరమల్లు, బోయిని శివ, ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.

## బస్ పాస్ రేట్ల పెంపు

(మొదటి పేజీ తరువాయి)

రూ.1300 ఉన్న మెట్రో ఎక్స్ప్రెస్ ధరను రూ.1600కు పెంచారు. రూ.1450గా ఉన్న మెట్రో డీలక్స్ బస్ పాస్ ధర రూ.1800కు పెరిగింది. ఈ ధరల పెరుగుదలపై సామాన్యులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చిన్న ఉద్యోగులు, దినసరి కూలీలు, తక్కువ ఆదాయ వర్గాల ప్రజలు రోజువారీ ప్రయాణానికి ఈ బస్ పాసులను ఉపయోగిస్తారు. పెంచిన ధరలు వారి నెలవారీ బడ్జెట్పై అదనపు భారం మోపుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పాటు బస్ పాస్ ధరలు తమ జీవితాన్ని మరింత కష్టతరం చేస్తుందని అంటున్నారు.

ఇక ఇటీవల హైదరాబాద్ మెట్రో టికెట్ ధరలను కూడా పెంచారు. ఏడున్నరేళ్ల తర్వాత తొలిసారిగా ధరల పెంపును %ాడు% మెట్రో రైల్ లిమిటెడ్ మే 17 నుంచి అమలులోకి తెచ్చింది. ముందుగా 20 శాతం టికెట్ ధరలను పెంచారు. అయితే ప్రయాణికుల నుంచి వచ్చిన వ్యతిరేకత, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పెరిగిన ధరలపై 10 శాతం రాయితీని మే 24 నుంచి ప్రకటించింది. దీంతో చాలా మంది మెట్రోకు బదులుగా బస్సుల్లో ప్రయాణాలు సాగిస్తున్నారు. ఇలాంటి సమయంలో బస్ పాస్ ఛార్జీలు కూడా పెంచటంతో సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణలో పాఠశాలలు, కళాశాలలు ఈ నెల 12వ తేదీ నుంచి తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు టీజీఎస్ ఆర్టీసీ శుభవార్తను అందించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విద్యార్థులకు జూన్ 12వ తేదీ నుంచి కొత్త బస్ పాస్ల జారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు అధికారులు అవసరమైన ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు. నగర వ్యాప్తంగా ఉన్న 40 ఆర్టీసీ కేంద్రాల్లో విద్యార్థులు ఈ బస్ పాస్లను పొందవచ్చని ఆర్టీసీ యాజమాన్యం తెలిపింది.

# పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



చిట్యాల, జూన్ 9(పీపుల్స్ డైరీ) : పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. చిట్యాల మండల కేంద్రంతో పాటు ఒడితల పాశిగడ్డ తండ గోపాలపురం కొత్తపేట బావుసింగ్ పల్లి జడలపేట వరికోల్ పల్లి నైన్ పాక అందుకుతండా గిద్దెముత్తారం కాల్వపల్లి నవాబుపేట తిరుమలాపూర్ జూకల్ చల్లగరిగ గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలను జిల్లా హౌసింగ్ పీడీ ఎంపీడీఓ ఎమ్మార్వో లతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై మంజూరీ పత్రాలను అందజేశారు. కొత్తపేట గ్రామంలో నరేగా నిధులు రూ.15 లక్షలతో ఆర్అండ్ బీ రోడ్డు నుండి స్మశాన వాటిక వరకు కొత్తగా వేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం బావుసింగ్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. గిద్దెముత్తారం గ్రామంలో రూ.15 లక్షలతో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నవాబుపేట గ్రామంలో రూ.10 లక్షలతో కొత్తగా నిర్మించిన ఐకేపీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయపార్టీలకు అతీతంగా పేద నిరుపేదలకు మొదటి విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతీ రూపాయి కూడా పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా ఇవ్వని ప్రతిపక్ష నాయకులు ఈరోజు ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేస్తుంటే చూసి ఓర్వలేక శిలాఫలకాల ధ్వంసానికి పాల్పడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రభుత్వం భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే ఇటువంటి పనులకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. మేము చేస్తున్న అభివృద్ధి పనులకు అడ్డుతగిలితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం పిరికిపంద చర్య అని అన్నారు. కొత్తపేట నైన్ పాక గ్రామాలల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు గ్రామస్తులు ఉన్నారు.

# ఆలయాల నిర్మాణానికి భారీ విరాళం

**తండ్రి జ్ఞాపకార్థకంగా తనయులు అందజేత**



**కేసముద్రం జూన్ 9 (పీపుల్స్ డైరీ)** మున్సిపల్ లోని విలేజ్ కేసముద్రంలో ఇటీవలే విశ్వబ్రాహ్మణ సంఘ వారు శ్రీశ్రీ కాశీ విశ్వేశ్వరాలయం, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయము మరియు శ్రీ సరస్వతి దేవి అమ్మవార్ల ఆలయాల నిర్మాణానికి భూమి పూజ సిలన్యాస శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఆలయాల కమిటీ సభ్యులు ఆలయాల నిర్మాణం కొరకు నిధుల సేకరణ చేపట్టడం జరిగింది. ఈ నిధుల సేకరణలో భాగంగా కేసముద్రం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి కీర్తిశేషులు చిల్లం చర్ల లక్ష్మణరావు ల జ్ఞాపకార్థకంగా వారి సతీమణి చిల్లం చర్ల ధనమ్మ మరియు కుమారులు చిల్లం చర్ల శ్రీనివాస్, శ్యాంసుందర్, సంతోష్ కుమార్, సతీష్ కుమార్ లు ఆలయ నిర్మాణం కొరకు వారి తండ్రి జ్ఞాపకార్థకంగా ఒక లక్ష ఒక వెయ్యి 116 ఆలయాల నిర్మాణం కొరకు భారీ విరాళం అందజేయడం జరిగింది. చిల్లంచర్ల లక్ష్మణరావు కుటుంబం గ్రామంలో ఇప్పటివరకు నిర్మించిన ఆలయాలకు విరాళం దాతలుగా ముందు వరసల ఉండేవారని అనాదిగా ఈ కుటుంబం భక్తి శ్రద్దలకు నిదర్శనంగా నిలిచారని అలాగే వ్యాపార రంగంలో ఎంతో నిజాయితీగా కొనసాగే వారిని అందరిని తన మంచితనంతో ఆకట్టుకునే వారిని ఇలాంటి వారు సమాజానికి ఎంతో అవసరమని వారి జ్ఞాపకాలు ఇప్పటికీ కళ్ళ ముందు కదలాడుతున్నాయని పలువురు భావిస్తున్నారు. వీరి తనయులు కూడా తండ్రి బాటలో నడుస్తున్నందుకు వారి ఆశయాలను నిలబెట్టుకుంటూ తండ్రి యొక్క కీర్తి ప్రతిష్టలను పెంచుతున్నారని విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు మరియు గ్రామం ప్రజలు వీరి దాతృత్వానికి అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉల్లి రాజేశ్వరరావు, చిట్టోజు రమణాచారి, ఆరెందుల కుమారస్వామి, కందుకూరి సోమయ చారి, ఉల్లి వెంకటేశ్వర్లు, తుమ్మనపల్లి జితేందర్ రావు, బొల్లోజు శ్రీనివాస్, చిట్టోదు శ్రీనివాస్, కందుకూరి శ్రీనివాస చారి, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులేని పాఠశాలల్లో విద్యార్థులను చేర్చకండి

- విద్యను వ్యాపారం చేయబోయే వారి మాటలను నమ్మకండి
- యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్



**మంగపేట జూన్ 9 (పీపుల్స్ డైరీ):** మండలంలోని రాజపేట గ్రామ శివారులో ప్రభుత్వ విద్యాశాఖ అనుమతి రిజిస్ట్రేషన్ మరియు రికగ్నైజేషన్(పర్మిషన్ )లేకుండా పాఠశాలను స్థాపించడం విద్యా హక్కు చట్టాన్ని విస్మరించినట్లని టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ అగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మన రాజపేట గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాల్సిన విషయం ఏమనగా మన గ్రామంలో స్థాపించబడుతున్న ఎక్సలెంట్ పాఠశాలకు ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేనందున కొందరు ఇదేమిటని ప్రశ్నిస్తే ఆ పాఠశాల ప్రచారం లో మాకు పక్క జిల్లాలో మెయిన్ ఆఫీస్ ఉంది ఇది బ్రాంచ్ స్కూల్ మాత్రమే అని ప్రచారం చేస్తున్నారని మెయిన్ బ్రాంచ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉంది సబ్ బ్రాంచ్ రాజుపేట ములుగు జిల్లాలో ఉన్నందున అది చెల్లదన్నారు కాబట్టి విద్యార్థిని విద్యార్థులకు స్టడీ సర్టిఫికెట్ పొందడంలో లోకల్, నాన్ లోకల్ సమస్యలు ఎదురవుతాయని ఈ విధంగా ఒక జిల్లా అనుమతి మరొక జిల్లాకు అనుమతి వర్తించదు కనుక విద్యను ప్రైవేటుపరంగా వ్యాపారం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడాలనుకునే వారి మాటలను నమ్మవద్దన్నారు. ఈ విధంగా దుష్ప్రచారం చేస్తున్న ఎక్సలెంట్ పాఠశాలను ఉన్నతాధికారులు విచారణ జరిపి విద్యార్థులను ఎవర్ని చేర్చుకోకముందే తగు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

# ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ

**మెదక్, జూన్ 9 (పీపుల్స్డైరీ) :** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.వి. శ్రీనివాస రావు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క



ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి డి. వి. శ్రీనివాస రావు తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# జాతీయ ఆవార్డుకు తెల్లం మురళి మధు ఎంపిక పట్ల హుస్నాబాద్ కళాకారుల హర్షం

**హుస్నాబాద్, జూన్ 09 (పీపుల్స్ డైరీ) :** హుజురాబాద్ కు చెందిన రిటైర్డ్ పోస్టు మాస్టర్ సినీ గేయ రచయిత, గాయకులు తెల్లం మురళి మధుకు కాంతి కార్ సబీర్ జాతీయ పురస్కారం 2025కు ఎంపికైనట్లు భారతీయ కవి సమ్మేళన జాతీయ అధ్యక్షులు దీలిప్ గణపతి నెవాస్ పాటిల్, అఖిల భారత అంబేద్కర్ సాంస్కృతిక మండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మధుకర్ తెలిపారు. భారతదేశంలో 19మందిని ఎంపిక చేసినట్లు తెలుగు రాష్ట్రాల్లో నలుగురికి చోటు దక్కిందని జూన్ 11న కాంతికారి సంత కబీర్ 627 జయంతి సందర్భంగా నాగ్ పూర్ లో జరిగే జాతీయ మెగాఫిసియల్ కార్యక్రమానికి బుద్దిస్టు దేశమైన నేపాల్ కు చెందిన ఆరోగ్య శాఖ మంత్రి శత్రుఘన్ ప్రసాద్ సింగ్ చేతుల మీదుగా మురళీ మధు అవార్డు అందుకుంటున్నా సందర్భంగా హుస్నాబాద్ కు చెందిన ప్రముఖ టివి రెడియో జానపద గాయకులు గడిపె మల్లేశ్, సినియర్ కళాకారులు వరుకోలు కళా చందర్, పిట్టల తిరుపతి,గజ్జెల కనకయ్య,నన్నె అజయ్ కుమార్,తిప్పర్తి శ్రీనివాసులు, డాక్టర్ తైదల అంజయ్య, జాల ఆగయ్య, దేవర కనకయ్య, శ్రీదాస్యం లక్ష్మయ్య, పార్నంది రవిందర్, డాక్టర్ పోన్నాల బాలయ్య, నాథమునుల రామారావు, కస్పోజు సంజీవచారి, నారోజు చంద్రమౌళి, వలువొజు జగదీశ్వరాచారీ, బత్తుల చంద్రమౌళి, మోరే కనుకచంద్ర, ఎర్రమరాజు దేవరాజు, ఖాత ఎలీషా, బస్వపత్రి లక్ష్మయ్య, కల్లేం లక్ష్మణ్, తాండూరి సురేష్, చిట్టి దేవేందర్ రెడ్డి,తూర్పాటి మహేందర్,కత్తి ద్రాక్షయిని, సత్రం సరిత, పోతారాజు లావణ్య, ముద్దసాని విజయ, జక్కి మంజుల,దుడ్డేల సమ్మయ్య, గొల్లపల్లి వినోద్, బొనగిరి శ్రీకాంత్, గద్ద సంపత్,మంద రవిందర్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



# సీసీ రోడ్డును ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, జూన్ 9 (పీపుల్స్ డైరీ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం 125 డివిజన్, శ్రీరామ్ నగర్ పరిధిలోని, బేకరీ గడ్డ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో, బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో, బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా, వారి సమ్యసపై స్పందించి జీహెచ్ఎంసి ఫండ్స్ ద్వారా, సిసి రోడ్ నిర్మాణానికి 29,00,000 రూ. మంజూరు చేయించి, ఈరోజు రోడ్డు ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్,126 అధ్యక్షులు గణేష్, గఫ్ఫార్, యూసీఫ్, రహీమ్, ఖలీమ్, చాంద్ భాయ్, కాజా, మహేష్, ఖదీర్, జలీల్ ఖాన్, ఫయాజ్, యాదుల్, ఇస్మాయిల్, గుప్తా, మెహబూబ్, గౌస్ ఉద్దీన్, విజేందర్, సౌరవ్ మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.




# ల్యాబ్ టెక్నీషియన్ మృతి



**చిట్యాల, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పటల్ సిహెచ్సిలో ఔట్సోర్సింగ్ విధానంలో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న బుర్ర లక్ష్మణ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం మృతి చెందారు. మృతునికి ఒక కుమారుడు భార్య ఉన్నారు. ఆయన స్వగ్రామం మొగుళ్లపల్లి మండలం గుడిపహాడ్ గ్రామంలో అంత్యక్రియలు జరిగాయి.దీనికి తోటి వైద్య సిబ్బంది హాజరయ్యారు. గత 12 సంవత్సరాలుగా చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ రోగులకు ఉత్తమ సేవలందించారు. మండల కేంద్రంలోని ప్రజలకు సుపరిచితులుగా ఉంటూ ఉత్తమ సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందారు. బాధిత ల్యాబ్ టెక్నీషియన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపారు.

# 77 మంది వాహనదారులకు 65 వేల జరిమానా

**మద్యం సేవించి వాహనాలు నడిపినందున...**



**గోవిందరావుపేట, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధి పసర లో సోమవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేయడంతో 77 మంది వాహనదారులు సేవించినట్లు పరీక్షల్లో నిర్ధోరణ కావడం జరిగిందని పసర ఎస్సై అచ్చ కమలాకర్ తెలిపారు, వాహనదారులను ములుగు కోర్టులో హాజరపరచగా జడ్జి ఇరువురి వాహనదారులకు 65 వేల రూపాయల జరిమానా తో పాటు 5 గురికి 3 రోజుల జైలు విధించినట్లు ఎస్సై వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రోడ్డు నిబంధనా వలి, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలని సూచించారు, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని వివరించారు,

# ఉద్యాన పంటల సాగుపై అవగాహన సదస్సు

- ఈ పంటల సాగుతోనే రైతులకు అధిక లాభాలు
- ఉద్యాన శాఖ అధికారి శ్రీకాంత్



ములుగు /మంగపేట జూన్ 09 (పీపుల్స్ డైరీ): మండలంలోని లక్ష్మీదేవి పేట రైతు వేదికలో ఉద్యాన పంటల సాగు మరియు ప్రభుత్వం అందించే సబ్సిడీల గురించి సమావేశం ఏర్పాటు చేయగా హార్టికల్చర్ అధికారి శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం 50% రాయితీ ఉందని మల్చింగ్ ద్వారా కూరగాయల సాగుకు 50% సన్నా చిన్నకారు రైతులకు డ్రిప్ ఇరిగేషన్ 90% పెద్ద రైతులకు 80% వెనుకబడిన వర్గాలకు 100% రాయితీ ఉందని వివరించారు.ఆయిల్ పామ్ సాగుకై మొక్కకు 20 రూపాయలు చెల్లించి మిగతా రాయితీ పొందవచ్చు అన్నారు ప్రతి సంవత్సరం ఎకరానికి 4200 చొప్పున నాలుగు సంవత్సరాల సహాయం అందించడం జరుగుతుందన్నారు రైతులు ప్రభుత్వ అందించే రాయితీలు సద్వినియోగ పరుచుకొని ఉద్యాన పంటల సాగు వైపు మొగుచూపాలన్నారు ఉద్యాన పంటలు సాగుతోనే రైతుకు మేలు జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శైలజ వ్యవసాయ విస్తరణ అధికారి దయాన,కేఎన్ బయోసైన్సెస్ కంపెనీ ప్రతినిధి నవీన్, సురదీప్ డ్రిప్ ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధి ప్రశాంత్ రైతులు పాల్గొన్నారు.

# గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి

**జాయింట్ కలెక్టర్కు ఫిర్యాదు**



**భూపాలపల్లి, జూన్ 9 (పీపుల్స్డైరీ) :** బహుజన్ సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ పి. అశోక్ కుమార్కు జిల్లాలో గ్యాస్ ఏజెన్సీలు సిలిండర్ డెలివరీ సమయంలో ఆన్లైన్లో బుక్ చేసిన రవాణ చార్జీల పేరుతో వినియోగదారుల నుండి అదనంగా 100 రూ" వరకు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. రిసిప్ట్ బిల్లు అడుగుతే ఇవ్వకుండా దురుసుగా ప్రవర్తిస్తున్నారని, వినియోదారులకు అందుబాటులో ఉంచకుండా కమర్షియల్ సిలిండర్లకు బదులు ఇండ్లలో వాడే సిలిండర్లను హొటల్స్ బేకరీ షాపులలో నిల్వ ఉంచుతూ ప్రజలకు సకాలంలో అందించకుండా ఇబ్బందులు గురిచేస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని దళారులను గుర్తించి వారి లైసెన్సులు రద్దు చేసి ప్రజలను వారి బారి నుండి కాపాడాలని వారితో కుమ్మక్కైన అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ వేల్పుగొండ మహేందర్ జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మురారి సదానందం తదితరులు పాల్గొన్నారు

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**చిట్యాల, జూన్ 9(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రానికి చెందిన పిట్టల రాజేందర్ ఇటీవల గుండెపోటుతో మరణించగా సోమవారం జరిగిన ఆయన దశదిన కార్యక్రమంలో మృతుడు రాజేందర్ తో కలిసి మండల కేంద్రంలోని ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో చదువుకున్న పదవ తరగతి 2000 బ్యాచ్ మిత్రులందరు ఏకమై బాధలో ఉన్న మృతుడి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పిస్తూ వారి పిల్లలకు ఆర్థిక సాయంగా పోస్ట్ ఆఫీస్ నందు 65 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్ ను అందించారు. ఈ కార్యక్రమంలో మిత్రబృందం పాల్గొన్నారు.

పీపుల్స్ డైరీ
కరీంనగర్
మంగళవారం, 10 జూన్ 2025
సంపుటి : 15, సంచిక : 39


## పిజిటి ప్రమోషన్ కోరుతున్న సోషల్ వెల్ఫేర్ హిందీ ఉపాధ్యాయులు



**హన్మకొండ, జూన్ 9 (పీపుల్స్ డైరీ)** నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని ఆదివారం హన్మకొండ జెడ్పీ సమావేశ హాల్‌లో సోషల్ వెల్ఫేర్ గురుకులాల హిందీ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఎనిమిదేళ్లకు పైగా టీజిటీ హోదాలో పనిచేస్తున్నా, ప్రమోషన్ లేకుండా పీజిటీ బాధ్యతలు నిర్వహించాల్సి వస్తోందని తెలిపారు. ఇతర సబ్జెక్టుల మాదిరిగానే హిందీ ఉపాధ్యాయులకూ పీజీటి పోస్టులకై ప్రమోషన్ కల్పించాలని, ప్రతి పాఠశాలలో టీజిటీ, పీజిటీ రెండు పోస్టులను ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించడంతో ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు జె. ఆనంద్, మాడిశెట్టి సుధ, మీరాబాయి, శిరీష,పి. సరిత దేవి, ఫరిదా బేగం,స్వప్న తదితరులు పాల్గొన్నారు. తమ సమస్యలపై ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించడంతో ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.

## ఆయుర్వేద ఆసుపత్రిలో పండ్లు పంపిణీ...



**మట్టెవాడ, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** టిపిసిసి కార్యదర్శి, కొండా దంపతుల సేవకుడు మీసాల ప్రకాష్ 53వ జన్మదినం సందర్భంగా సోమవారం 27వ డివిజన్ పరిధిలోని ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో రోగులకు, వారి బంధువులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు గూడ శారద, జి.రమ్యశ్రీ, రజియా, జహీరా బేగం, గూడ గోవర్ధన్, గూడ నవీన్, పోలేపాక విశాల్, సందెల లాజర్, దౌడు నాగరాజ్, నరేష్, మార్కు, ఓడపల్లి రవి, ఎల్లగొండ శ్రీనివాస్, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. పండ్ల పంపిణీ అనంతరం 27వ డివిజన్ లో కేక్ కట్ చేసి బాటసారులకు పంపిణీ చేశారు.

## బల్దియాలో ప్రజావాణి



**మట్టెవాడ, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందచేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా. ఇలా ఉన్నాయి. ఇంజనీరింగ్ 17, హెల్త్ అండ్ శానిటేషన్ 06, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 10, టౌన్ ప్లానింగ్ 39, మంచినీటి సరఫరా, విద్యుత్ 04 మొత్తం కలిపి 76 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఇంచార్జి ఎస్ఈ శ్రీనివాస్, హెచ్ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలుంటే రైతులు నేరుగా దరఖాస్తులను ఇవ్వండి : తహసీల్దార్ సునీత



**మొగుళ్ళపల్లి, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని ఇసిపేట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు ఉంటే రైతులు నేరుగా దరఖాస్తులను ఇవ్వండని తాహసిల్దార్ జాలి సునీత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన భూభారతి చట్టం పై రెవెన్యూ సదస్సును గ్రామంలో నిర్వహించడం జరిగింది. రెవెన్యూ సదస్సులో ఇస్సిపేట, చింతలపల్లి, పాత ఇసిపేట, గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు సమస్యలను దరఖాస్తుల ద్వారా నేరుగా తాహసిల్దార్ స్వీకరించారు. తాహసిల్దార్ సునీత మాట్లాడుతూ. నూతన భూ భారతి చట్టంపై గ్రామాలలో రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం జరుగుతుందని. భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం మండలంలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రజలకు భూ సమస్యలు ఉన్నట్లయితే ఆధారాలతో నేరుగా సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శివరామకృష్ణ, జిపి సెక్రటరీ బండారి సునీల్, రెవెన్యూ సిబ్బంది ఆయా గ్రామాల ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**ఆత్మకూర్, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, పేదల ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పర్వతగిరి రాజు, నాగెల్లి సామెల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ ప్యాక్స్ చైర్మన్ ఏరుకొండ రవి, సమన్వయ కమిటీ సభ్యులు రేవూరి జయపాల్ రెడ్డి, పరికిరాల వాసు, ఆత్మకూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అలువాల రవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బరుపట్ల అయోధ్య, నాయకులు పాల్గొన్నారు.



# సికెఎం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలందించాలి**

**మెనూ ప్రకారం బాలింతలకు పౌష్టికాహారం (డైట్) అందించాలి**

**పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా జరగాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద**



**మట్టెవాడ, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆదేశించారు. వరంగల్ నగరంలోని సికెఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా సందర్శించి ఇన్ పేషంట్, ఔట్ పేషంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవల గదులతోపాటు ల్యాబ్ లు, పలు విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సేవలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఐపి, ఓపీ సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలను అందించాలన్నారు. సాధారణ ప్రసవాలు పెంచాలని అన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు అందుతున్న వైద్యం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. శానిటేషన్ వ్యవస్థ మెరుగుపరచాలని, సెప్టిక్ ట్యాంక్ వేగవంతంగా శుభ్రం చేయాలన్నారు. ఈ సందర్భంగా బాలింత పళ్ళెంలో భోజనాన్ని గమనించిన కలెక్టర్ మెనూ పాటించక పోవడంపై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఖచ్చితంగా మెనూ పాటిస్తూ బాలింతలకు పౌష్టికాహారాన్ని (డైట్) అందించాలని ఆదేశించారు. అన్నపూర్ణ భోజనం క్యాంటీన్‌ను ఆసుపత్రి బయటకు మార్చాలని ఆస్పత్రి ఇరువైపులా వెంటనే సీసీ కెమెరాలు అమర్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంఓలు డాక్టర్ మురళి, డాక్టర్ రమేష్, డాక్టర్ సత్య జిత్ రే, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని 4వ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దిన పీఎం

**డా జాడి రామరాజు నేత**



**ఏటూరునాగారం, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** బీజేపీ మండల అధ్యక్షురాలు దుర్గం సమ్మక్క ఆధ్వర్యం లో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా 11 సంత్సరాలు పూర్తి చేసుకొని ముందుకు వెళ్తున్న సందర్భంగా బీజేపీ కన్నాయిగూడెం మండల బీజేపీ ముఖ్య కార్యకర్తలతో సోమవారం కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ భారతదేశంను 59 శాంత్సరాల 145 రోజులు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలను ఓటు బ్యాంకు గా మాత్రమే ఉపోయోగించుకొని, దేశం సంపదను దోచుకున్నారని అన్నారు. అదేవిదంగా కేంద్రంలో బీజేపీ 2014లో అధికారం లోకి వచ్చిన తర్వాత నరేంద్ర మోడీ దేశప్రధాన మంత్రిగా పదవి భాద్యతలు చేపట్టిన తరవాత ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల అభివృద్దే లక్ష్యాంగా సంక్షమా పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చేశారాని అన్నారు. ఉజ్వల్ గ్యాస్ పథకం ద్వారా ఇంటికో గ్యాస్ ఇచ్చారని స్వచ్ఛ భరత్ స్కీమ్ తో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించారాని అన్నారు. అదేవిదంగా ప్రధాన మంత్రి విశ్వకర్మ ద్వారా నిరుపేద లకు వడ్డీ లేకుండా శిక్షణ తరగతులు నిర్వహించి లక్షరూపాయలు ఇచ్చారని అన్నారు. అలాగే మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి గ్రామం లో సీసీ రోడ్లు డ్రైనేజి కలవాలు ప్రధాన మంత్రి గ్రామీణ అవస్ యోజన పథకం ద్వారా 4కోట్ల ఇండ్లు నిర్మించారాని అన్నారు అదేవిదంగా ములుగు జిల్లాకు 950కోట్ల రూపాయలతో గిరిజన యూనివార్సిటీ ఇచ్చారని అలాగే ములుగు జిల్లా పాలపేట రామప్ప దేవాలయంకు యూనిస్కో గుర్తింపు ఇచ్చిందనిఅన్నారు. అదేవిధంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక అభివృద్ధి కలిగిన దేశాంగా తీర్చి దిద్దారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కుమ్మరి సత్యం, యువ మోర్చా అధ్యక్షులు తిప్పనపల్లి సతీష్, ప్రధాన కార్యదర్శులు రాశాల శ్రీకాంత్, కావేరి ఆనంద్, కావేరి సుమన్, సునార్కని లక్ష్మయ్య, కావేరి నాగేశ్వరవు, సాల్లూరి రంజిత్, సునార్కని దుర్గయ్య, బేడిక లక్ష్మణ్, జనగాం శినేశ్వరవు, దుర్గం గంగ మున్వర్, దుర్గం రాజకుమార్ తదితర్లు పాల్గొన్నారు.

## రైతుసంఘం మహాసభలను జయప్రదం చేయండి



**ఏటునాగారం, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని చిన్న బోయినపెల్లిలో తెలంగాణ రైతు సంఘం విస్తృతస్థాయి సమావేశం సోమవారం ఎండి యాకూబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తుమ్మల వెంకటరెడ్డి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు ఏ హామీ అమలు చేయకుండా తూతూ మంత్రంగా అమలు చేస్తున్నారని, దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రధా నంగా రైతుల రుణమాఫీ రెండు లక్షల లోపు మాఫీ చేస్తానని రెండు లక్షల పైన ఉన్న డబ్బులు రైతులు కట్టాలని పేర్కొంటే రైతులందరూ రెండు లక్షల పైన డబ్బులు బ్యాంకుల కట్టారని కానీ నేటికేది మాఫీ కాలేదని పేర్కొన్నారు. వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు .రైతు భరోసా గతంలో మూడు ఎకరాల లోపే రైతుబంధు వేశారని ప్రభుత్వం కాస్తులో ఉన్న భూమి మొత్తానికి రైతు భరోసా ఇస్తానని అది అమలు కావట్లేదని పేర్కొన్నారు. అంతే కాకుండా ఈ సీజన్లో సన్నధాన్యం రైతులు పండిస్తే బోనస్ పడడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే పై సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన నూతన వ్యవసాయం మార్కెటింగ్ ముసాయిదా రద్దు పరచాలని ఇది రైతులకు వ్యతిరేకమైనదని తిరిగి పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా ఈ ముసాయిదా ఉన్నదని పేర్కొన్నారు వెంటనే ముసాయిదా రద్దు చేయాలని డిమాండ్ చేశారు .జిల్లాలో రైతులకు అన్ని మండలాలకు గోదావరి జలాలు అందించాలని డిమాండ్ చేశారు . జిల్లాలో కాస్తు కబ్జాలో ఉన్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .పై సమస్యల సాధనకు జూన్ 12న గోవిందరావుపేటలో పీఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరుగు తెలంగాణ రైతు సంఘం మహాసభను జయప్రదం చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో వడకాపురం సారయ్య కన్వీనర్ గా కమిటీ సభ్యులుగా బండారి నరసింహులు, దిడ్డి వెంకన్న సిద్ధబోయిన వెంకన్న, పి అరవ పెల్లి నాగులు, బోట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి : తహసీల్దార్

**గణపురం, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సాగు చేసుకునే ప్రతి రైతుకు హక్కులు కల్పించి పట్టాలిస్తామన్నారు. రైతులు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి పట్టాలు జారీ చేస్తామని తెలిపారు. ప్రజలు రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐలు దేవేందర్, రహమత్ పాషా, సర్వేయర్ నిరంజన్, సిబ్బంది గుడాల తిరుపతి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**మట్టెవాడ, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ నగర పరిధిలోని 27వ డివిజన్ పరిధిలో బల్దియా సాధారణ నిధులు రూ.30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు, 37వ డివిజన్‌లోని బల్దియా ప్రత్యేక నిధులు (ఎస్ డి ఎఫ్) రూ. 20.00 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులను చేపట్టడానికి 38వ డివిజన్ మధ్య కోట ప్రాంతం లో యాదవ పోచమ్మ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి బల్దియా సాధారణ నిధులు రు. 25లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న నిర్మాణ పనులతో పాటు బల్దియా సాధారణ నిధులు రూ.17.50 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు పూర్తి చేయడానికి మాజీ శాసన మండలి సభ్యులు కొండ మురళీధర్ రావుతో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్ బైర బోయిన ఉమా దామోదర్ యాదవ్ భోగి సువర్ణ సురేష్ బసవరాజు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# స్వకృషి ఉద్యమంలో నూతన కంప్యూటరీకరణ



**సహకార సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా గ్రామాల అభివృద్ధి**

**సహ వికాస సంస్థ మేనేజర్ లక్ష్మణ్**

**విజయవంతంగా దుగ్గొండి పురుషుల పొదుపు సమితి వార్షిక మహాసభ..**

**దుగ్గొండి, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** స్వకృషి ఉద్యమంలో నూతన కంప్యూటరీకరణ వలన సంఘాల్లో సభ్యులకు ఎంతగానో మేలు జరుగుతున్నదని సహవికాస సంస్థ మేనేజర్ లక్ష్మణ్ తెలిపారు. దుగ్గొండి మండల కేంద్రంలో గల దుగ్గొండి పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ అధ్యక్షతన ఆ సమితి 12 వ వార్షిక మహాసభ కార్యాలయం ఆవరణలో జరిగింది. సమితి పరిధిలోని దుగ్గొండి, చంద్రయ్య పల్లి, దేశాయిపల్లి, రేబల్లె,వెంకటాపురం, నేరేడుపల్లి, వసంతా పురం, ప్రగతి సింగారం,అక్కంపేట అనే 10 సంఘాలు ఉండగా మొత్తం 4382 మంది సభ్యులు కాగా మొత్తం రూ.10 కోట్ల నిధులు ఉన్నాయి.సమితి నిర్వహణ పట్ల స్థితిగతులు, అభివృద్ధి పట్ల చర్చించుకు న్నారు. ఈ నేపథ్యంలో 2024-25 వార్షిక నివేదికను అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్, గణకులు పోలోజు రమణాచారిలు చదివి ప్రవేశపెట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సహకార వికాస సంస్థ మేనేజర్ లక్ష్మణ్ మాట్లా డుతూ గ్రామాల్లో సహకార సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు మంచిన నడిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఉద్దేశ్యంతో సహకార వికాస సంస్థ ఏర్పాటు చేయగా నేడు స్వకృషీ ఉద్యమం వజయవం తంగా నడుస్తున్నాయని తెలియజేశారు. 1995 చట్టం ద్వారానే రాజకీయ పార్టీల కతీతంగా సహవికాస సంస్థ సంఘాలు అభివృద్ధి చెందు తున్నాయని పేర్కొన్నారు. సహకార ఉద్యమంలో 54 సమితిలు ఉండగా సేవా దృక్పథంతో నిర్వహణలో ఉన్నాయని తెలిపారు.సిడీఎఫ్ ధర్మకర్తల మండలి ప్రతినిధి దర్మవతి మాట్లాడుతూ సంఘాల అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు కృషి కీలకమని అన్నారు. సిడీఎఫ్ అభివృద్ధి అధికారి నవీన్ మాట్లాడుతూ సంఘాల్లో బకాయి శాతం జీరో చేస్తేనే మెరుగు లభిస్తుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షుడు కందికొండ రవీందర్, సంఘాల అధ్యక్షులు,సమితి పాలకవర్గ సభ్యులు కందుల శ్రీనివాస్ గౌడ్, మోతుకూరి ప్రభాకర్,పెద్దిరెడ్డి మహేందర్ రెడ్డి,బట్టి బక్కయ్య,పొగాకు రమేష్ గౌడ్,వేములపల్లి బాబు, పెండ్యాల మల్లేశం, రాయరాకుల రమేష్,ప్రేమ్ సాగర్, ఆయా సంఘాల ఉపాధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు,గణకులు పాల్గొన్నారు.





# డ్రగ్స్ నిర్మూలనను సామాజిక బాధ్యతగా తీసుకుందాం

**హుస్నాబాద్ నియోజకవర్గ జేపీసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి**

**ఎల్కతుర్తి, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రలో భాగంగా ఎల్కతుర్తి మండలంలో ఇంద్రనగర్, చింతలపల్లి, దామెర గ్రామాలలో జేపీసీ మరియు ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది . జేపీసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలు, లోకజ్ఞానం లేనటువంటి విద్యార్థులకు, నూతన జీవితాలను ప్రారంభించే యువతక ఈ డ్రగ్స్ ను అంటిపెట్టుకొని రేపటి దేశానికి పాలకులుగా, ఉద్యోగులుగా, రాజకీయ నాయకులుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదగవలసిన యువత అర్ధాంతరంగా చనిపోవడం కుటుంబాలలో కడువిషాదాన్ని నింపుతుందన్నారు. తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్య డ్రగ్స్అని ఆరోగ్యంగా, ఆర్థికంగా, సామాజికంగా కృంగిపోవడం ఈ దేశానికి మంచిది కాదు. లోడీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఉప్పుల కుమారస్వామి మాట్లాడుతూ ఒకవైపు దేశానికి దేశాలతో యుద్ధం పొంచి ఉంటే మన దేశాన్ని కాపాడుకోవాల్సిన యువత మత్తుకు బానిసలై చనిపోవడం దేశ శక్తిని కోల్పోతున్నాం అని అన్నారు,అక్కన్నపేట మండల జేపీసీ కోఆర్డినేటర్ వేముల జగదీష్ మాట్లాడుతూ పోలీస్, నార్కోటిక్,ఎక్సైజ్ శాఖలు డ్రగ్స్ ని అరికట్టడానికి ప్రయత్నిస్తున్నప్పటికి అది ఇంకా విజృంభించి పల్లెలు దాకా వచ్చింది కాబట్టి సమాజంలో ఉన్న ప్రతి వర్గం పార్టీలకతీతంగా ఏకమై డ్రగ్స్ నీ నిర్మూలించినప్పుడే యువత ను కాపాడుకున్న వాళ్ళం అవుతామని అన్నారు అదేవిధంగా జేపీసీ నాయకురాలు గాండ్ల పద్మ మాట్లాడు తూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని చదువుకు దగ్గరై జ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జేపీసీ నాయకులు తాళ్లపల్లి జగన్, తాళ్లపల్లి ప్రభాకర్, పెట్టెం కుమారస్వామి, గొర్రె తామస్,సీసీ శ్రీనివాస్ , మహిళలు, వివోఏలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలి

**బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి అప్పని హరీష్ వర్మ**



**వీణవంక, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** మంత్రివర్గంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం తరఫున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి హరీష్ వర్మ అప్పని మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంనర గడుస్తున్న విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటని ఇప్పటికైనా ఈ మంత్రివర్గ విస్తరణ లో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి ని నియమించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలని అధికారంలోకి రావడం కోసం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లో లోపే మొదటి సంతకం పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం కోసం సంతకం పెడతానని చెప్పి నేటికీ కూడా విడుదల చేయకపోవడం సిగ్గుచేటని ఇప్పటికైనా పెండింగ్లో ఉన్నటువంటి 6000వేల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది అంతేకాదు ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగా పాలన కొనసాగుతుందని విద్య హక్కు చట్టాన్ని అమలు చేసి నిరుపేద విద్యార్థుల కు నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రవేట్ విద్యాసంస్థలలో 25% నిరుపేద విద్యార్థులకు విద్యను అందించే విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్ టిఆర్ఎస్వి నాయకులు వోలాల శ్రీకాంత్ గౌడ్, చింతల కౌశిక్, కాత్రేవుల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పాఠశాలల విలీనం మానుకోవాలి

**డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రాజిరెడ్డి..**




**జమ్మికుంట జూన్ 9, పీపుల్స్ డైరీ) :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు వేణుమాధవ్ అధ్యక్షతన సెలవు నిబంధనలు మరియు ప్రభుత్వ ఉత్తర్వుల మీద అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో పాఠశాల నిర్వహణపై రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రఘుశంకర్ రెడ్డి మాట్లాడారు.. సెలవు నిబంధనలు మరియు ప్రభుత్వ ఉత్తర్వుల మీద రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజిరెడ్డి సంపూర్ణ అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం పాఠశాలలను మూసివేత దిశగా ఆలోచనలు చేస్తున్న ప్రభుత్వం అందులో భాగంగానే పాఠశాలల ను కుదించాలనే కుట్రలు పన్నతోందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివేది నిరుపేద ఎస్.సి, ఎస్.టి , బలహీన వర్గాలకు చెందిన పిల్లలని వారికి సమానమైన, నాణ్యమైన విద్యను అందించ డం ప్రభుత్వ బాధ్యత అని అందుకోసం ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఐదుతరగదుల తో పాటు ఐదుగురు టీచర్లను నిరమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి, ప్రధాన కార్యదర్శి రాంమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శులు తిరుపతి, చక్రధర్, జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ , ఇల్లందకుంట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంపత్, వేణు మరియు రాగిణి, లహరి అనూష , ప్రవీణ, హరీష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ



**హుస్నాబాద్, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** హుస్నాబాద్ నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ తగరపు శ్రీనివాస్ క్రియా వాలంటీర్లకు, సభ్యులకు సభ్యత్వ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ కార్యకర్తను గుర్తించడంలో జనసేన ఎప్పుడూ ముందుంటుందని, ప్రతి గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ఈ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారి దూరదృష్టితో, కార్యకర్తల కుటుంబానికి భరోసా కల్పించేందుకు, ఇది వరకూ ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా జనసేన పార్టీ క్రియా సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ప్రమాద భీమా కల్పిస్తున్నదని చెప్పారు. చనిపోయిన సభ్యుడికి రూ.5 లక్షల భీమా, గాయపడిన సభ్యుడికి రూ.50,000 వరకు వైద్య ఖర్చుల సహాయం అందించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాస్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల అధ్యక్షుడు కొలుగూరి అనిల్, పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల సంజీవ్, కొమ్ముల మధు బాబు, కోడెం శ్రీకర్, కొంకటి లింగమూర్తి, సైదాపూర్ మండల నాయకులు మొలుగూరి అరవింద్, నల్ల శ్రీకాంత్, గుంటి హరిప్రసాద్, పొడిశెట్టి రవితేజ, రహీం, కొహెడ మండల నాయకులు బొయిని అరుణ్, ముస్కుల పవన్ కళ్యాణ్, కిసరి సాగర్, జేరిపోతుల విధ్యాసాగర్, బొయిని మహేశ్, ఎల్కతుర్తి మండల నాయకులు మేకల కిషన్, ఎర్రోల్ల వంశీ, అరవింద్, భీమదేవరపల్లి మండల నాయకులు పోలు సత్యనారాయణ, గడిపె పవన్, బుంగ శివ, చిగురుమామిడి మండల నాయకులు కొక్కిస సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ మండలంలో రెవెన్యూ సదస్సు

**మొత్తం 184 భూ భారతి దరఖాస్తులు**



**హుజురాబాద్ రూరల్, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని కందుగుల గ్రామంలో సోమవారం రోజు రెవెన్యూ అధికారుల సదస్సు నిర్వహించారు. భూ భారతి (ఆర్ఓఆర్) ప్రక్రియలో భాగంగా మొత్తం 184 దరఖాస్తులు స్వీకరించబడినట్లు తహశీల్దార్ కనకయ్య తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్థుల నుండి వివిధ భూ సంబంధిత సమస్యలు, హక్కుల రిజిస్టర్ దరఖాస్తులను స్వీకరించారు. సత్వరమే ఈ దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించనున్నట్లు రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. ప్రజలకు భూసంబంధిత సేవలు అందించడంలో ఈ సదస్సులు కీలకపాత్ర పోషిస్తున్నాయని తహశీల్దార్ అన్నారు.

# మహ్మద్ మహీన్ స్కాలర్ షిప్‌కు ఎంపిక



**కమలాపూర్, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 8వ తరగతి చదువుతున్న మహ్మద్ మహీన్ జాతీయ స్కాలర్షిప్ కు ఎంపిక అయింది. జాతీయస్థాయిలో జరిగే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కొరకు దేశవ్యాప్తంగా వేల మంది విద్యార్థులు పోటీ పడగా హనుమకొండ జిల్లాలోని 64 మందిలో ఉప్పల్ బాలికల ఉన్నత పాఠశాల నుండి మహీన్ ఎంపికైంది. ఈ స్కాలర్షిప్ ద్వారా నెలకు పదివేల చొప్పున నాలుగు సంవత్సరాలకు 48000 విద్యార్థి అకౌంటు నందు జమవుతాయి. మహీన్ విజయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. వాణి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు బాలిక తల్లిదండ్రులు మాట్లాడుతూ అమ్మాయి స్కాలర్షిప్ కు ఎంపిక కావడం ఆనందంగా ఉందని తాను పై చదువులు చదవడానికి ఇది ప్రోత్సాహంగా ఉంటుందని తెలియజేశారు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు గ్రామస్తులు విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

# ఘనంగా హిందూ సామ్రాజ్య వాద దినోత్సవం



**హుస్నాబాద్, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** హుస్నాబాద్ పట్టణంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని హిందు సంఘాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ "ప్రపంచంలో తొలి హైందవ సింహాసనాదీసుడు ఛత్రపతి శివాజీ మహారాజ్" అని కొనియాడారు. శివాజీ మహారాజ్ రాజ్యాభిషేకం ద్వారా హిందూ స్వాభిమానం ఎలా మేల్కొన్నదీ, ఆయన పరిపాలన, ధైర్య సాహసాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో హిందూ యువత పాల్గొని శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు స్థానిక యువత కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై దేశభక్తి సందేశాన్ని ప్రచారం చేశారు.

# సబ్ జూనియర్ హాకీ టోర్నీలో కరీంనగర్ జిల్లాకి ప్రాతినిధ్యం




**హుజురాబాద్, జూన్ 9(పీపుల్స్ డైరీ) :** ఆదిలాబాద్‌లో సోమవారం నుండి ఈ నెల 11వ తేదీ వరకు జరుగుతున్న రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హాకీ టోర్నమెంట్ లో కరీంనగర్ జిల్లా తరపున హాకీ క్రీడాకారులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ సెక్రెటరీ తారక్ హైమద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బండా శ్రీనివాస్, మాట్లాడుతూ మా జిల్లా నుంచి ఎంపికైన యువ ఆటగాళ్లు ప్రతిభను చాటుకుని జిల్లా ఖ్యాతిని మరింతగా పెంచుతారనే ఆశాభావం ఉన్నది. రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించి జాతీయ స్థాయికి అర్హత పొందాలని ఆకాంక్షిస్తున్నాం అని తెలిపారు.

**టోర్నమెంట్ కోసం కరీంనగర్ జిల్లా నుంచి ఎంపికైన జట్టు సభ్యులు**

కృతిక్ పటేల్, చిన్నవేని అఖిల్,వినీల్ కుమార్, కొండపాక రిత్విక్, జయంత్,రామ్ చరణ్, కిషోర్, మొహమ్మద్ అవాన్, దుర్గరాజు, సర్దార్ అశ్మీత్ సింగ్, సర్దార్ కరణ్‌రాజ్ సింగ్,శ్రీరామ్ (కెప్టెన్), సాయి విఘ్నేష్, సోని అశుతోష్, హర్షిత్, తల్లపెల్లి సైనాథ్, తమ్మిశెట్టి శశాంక్, హర్విందర్ సింగ్, తల్లపెల్లి విష్వక్సేన్. ఈ యువ క్రీడాకారులకు జిల్లాలోని క్రీడాభిమానుల నుంచి అభినందనలు తెలిపారు.



# యువ వికాసం పేరుతో కాంగ్రెస్ మోసం

**బీఆర్ఎస్ నాయకులు కండె సుధాకర్**

**భీమదేవరపల్లి, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టి ఈ పథకాన్ని ఇప్పటి వరకు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని భీమదేవరపపల్లి మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కండె సుధాకర్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు అయోమయంలో పడ్డారని వారికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు రుణ పత్రాలు అందజేస్తామని చెప్పి చివరి నిమిషంలో వాయిదా వేయడం పట్ల అసలు ఈ పథకం అమలవుతుందో కాదోనని దీనిపై ఆశలు పెట్టుకున్న యువకులు నిరాశకు గురవుతున్నారన్నారు.



# వీణవంకలో బడిబాట

**వీణవంక, జూన్ 9(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని వీణవంక,నర్సింగాపూర్,కనపర్తి గ్రామాలలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎస్ శోభారాణి మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ వీణవంక ప్రధానోపాధ్యాయులుఉపాధ్యాయ బృందం, ఎంపీపీ ఎస్ నర్సింగాపూర్ ఎంపీ యుపిఎస్ కనపర్తి, ఎంపీ యుపిఎస్ వల్లభాపూర్ గ్రామాల ప్రధానోపాధ్యాయులు ఎంపీపీ ఎస్ వీణవంక ఎంపీపీ ఎస్ గర్ల్స్ వీణవంక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో మౌలిక వసతులు కల్పించండి



**కమలాపూర్, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ గ్రంథాలయంలో పేరుకుపోయిన పలు సమస్యలు పరిష్కరించి మౌలిక వసతులు కల్పంచాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కత్తి రమేష్ గౌడ్ సోమవారం గ్రంథాలయ జిల్లా చైర్మన్ అజీజ్ ఖాన్‌ను కలిసి విన్నవించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ కమలాపూర్ మండలంలోని గ్రంథాలయం కి లైబ్రరియన్‌ను నియమించాలని, కంప్యూటర్లు అందజేయాలని, లైబ్రరీలో స్వీపర్ అన్ని తనై పనిచేయాల్సి వస్తున్నందున వెంటనే రెగ్లర్ లబ్రేరియన్‌ను నియమించాలని పేర్కొన్నారు. కనీసం డిప్యూటేషన్ మీద నైనా ఏర్పాటు చేసి నడిపించాలన్నారు. అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించి పుస్తకాలు అందుబాటులో ఉండేల చూడాలన్నారు.

# విద్యార్థులతోనే ప్రభుత్వ పాఠశాలల మనుగడ



**సైదాపూర్, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** సైదాపూర్ మండలం పేరుకపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో బాలికల బాలురుల ఉన్నత పాఠశాల ఆవరణలో "ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి కే.శ్రీనివాస్ రెడ్డి కాంప్లెక్స్ ఉపాధ్యాయుడు దేవేందర్ రెడ్డి పాల్గొనగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు కే ప్రభావతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను అధిక సంఖ్యలో చేర్పించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల మనుగడ కాపాడుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు, మధ్యాహ్న భోజనం, రెండు జతల స్కూల్ యూనిఫామ్స్, నూతనంగా పాఠశాలలో ఆరో తరగతి చేరే విద్యార్థుల కు ఒక జత షూ, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అన్నీ ఉచితంగా విద్యార్థులకు పాఠశాల ప్రారంభం రోజునే అందిస్తా రని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థు లకు కావలసిన అన్ని రకాల వసతులు మరుగుదొడ్లు, ప్యూరిపై డ్రింకింగ్ వాటర్, భోజనం తినడానికి డైనింగ్ హాల్, విద్యార్థులు విద్యతో పాటు విద్యా సంబంధిం చిన సమాచారం తెలుసుకోవడానికి పాఠశాల గ్రంథాలయం, విద్యార్థు లు శారీరక శ్రమ చేయడానికి ఆటలు, విద్యార్థుల మానసిక ఉల్లాసా నికి సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యతోపాటు విజ్ఞానం పెంచుకోవ డానికి సైన్స్ఎగ్జిబిషన్, విహారయాత్రలు, అలాగే ఫీల్డ్ ట్రిప్స్ మొదలగు సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కల్పిస్తామని తెలిపారు. ప్రతి విద్యార్థి పైన చదువుపై ప్రత్యేకమైన శ్రద్ధతోపాటు, వెనుకబడిన విద్యార్థులను దత్తత తీసుకొని వారికి ప్రత్యేకమైన శిక్షణతో పాటు విద్యా బోధనలు అందించనున్నట్లు తెలిపారు. మానసిక ఒత్తిడీలకు గురికాకుండా వారికి ప్రముఖుల చేత మోటివేషన్ తరగతులు, యోగా తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య మురళి మనోహర్ ప్రభావతి ప్రతిభ లక్ష్మి గణేష్ సౌజన్య అంగన్వాడీ టీచర్లు సమత మమత ఆశా కార్యకర్తలు వజ్రవ్వ సుజాత గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

## ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు - డిసిఈబి సెక్రటరీ గారె కృష్ణమూర్తి

**రాయపర్తి, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య లభిస్తుందని డిసిఈబి సెక్రటరీ గారె కృష్ణమూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రం లోని జెడ్పిఎస్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం గారె కృష్ణమూర్తి,ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సతీష్, ఉర్దూ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు నసీన సుల్తానా, హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ లతో కలిసి 2025 -26 సంవత్సర బడిబాట గ్రామసభ ను జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి ఆదేశాల మేరకు ఏపిఎం కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి పల్లె వినోద్ కుమార్ సహకారంతో 150 మంది తల్లిదండ్రులు గ్రామ సమైక్య సభ్యులు అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్లు గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థులు సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా గారె కృష్ణమూర్తి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చెప్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నా రు. ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి నాణ్యమైన విద్యను పొందాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అనేక రకాల మౌలిక వసతులు ఉచిత దుస్తులు,



పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్,మధ్యాహ్న భోజనం, అల్పాహారం, తాగునీటి వసతి ఇలా అనేక రకాల సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మధ్యమాలలో విద్యార్థులకు బోధనలు జరుగుతాయని తెలిపారు. ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయుల కృషితో తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జిల్లాస్థాయి ర్యాంకులు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రతినెల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతి పై సమగ్ర సమీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు స్వాతి, శ్రీదేవి, లక్ష్మి, సహేస్తా తఫీమ్,మురళి, వివేక్, నరేష్ , రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలోనే నాణ్యమైన విద్య : హెచ్ఎం



**మరిపెడ, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ అన్నారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని పూల బజార్,కున్య తండా లో విద్యార్థుల నమోదు కోసం ఇంటింటికి ప్రచారం చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రెండు జతల యూనిఫారాలు, ఉచిత పాఠ్య పుస్తకాలు, విద్యార్థులకు వారంలో మూడుసార్లు కోడిగుడ్లు రాగిజావ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నత విద్యార్హతలు కలిగి అంకిత భావంతో పనిచేస్తున్నారని అన్నారు.బడి ఈడు పిల్లలందరిని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లింగాల మహేష్ గౌడ్, వెంకటేశ్వరరావు,సందీప్ కుమార్,ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఝాన్సీ రాణి



**కమలాపూర్, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ లను పరిశీలించిన కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, ఎంపీడీవో గుండె బాబు కమలాపూర్ మండలంలోని కమలాపూర్ మండల కేంద్రంలో 350 డబుల్ బెడ్ రూమ్ గృహములు గూడూరు గ్రామంలో యాభై గృహములు మర్రిపల్లి గూడెంలో యాభై గృహములు ఎనిమిది సంవత్సరాల క్రితం బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రారంభించి పూర్తి చేయకుండా అసంపూర్తిగా మధ్యలోనే వదిలివేశారు. ఇందులో ముప్పై డబుల్ బెడ్ రూమ్ గృహములు జర్నలిస్టులకు కూడా కేటాయించారు. దీనిపై హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు స్పందించి ఇల్లు లేని నిరుపేదలకు త్వరితగతన డబుల్ బెడ్రూంలో అందించాలనేటువంటి లక్ష్యంతో రాష్ట్ర గృహ నిర్మాణాశాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారితో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ హనుమకొండ జిల్లా కలెక్టర్ మాట్లాడడం జరిగింది. డబల్ బెడ్ రూమ్ లకు సంబంధించి పెండింగు ఉన్నటువంటి శానిటరీ ఎలక్ట్రిసిటీ వాటర్ సప్లై తదితర పనులు త్వరితగతన పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోబడి, పనులు పూర్తి కాపాడుతున్నవి. అతి త్వరలో డబుల్ బెడ్ రూమ్ పనులు పూర్తిచేసి అర్హులైన పేదలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందించబోతుందని తెలియజేయుచున్నాము ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వాణి జిఎస్ఎల్ అధ్యక్షులు కంభంపాటి ప్రసాద్ గూడెపు మొగులయ్య కూచన నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణాల మంజూరు పత్రాలు అందజేత



**కమలాపూర్, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల కేంద్రంలోని కన్నూరు గ్రామంలో మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను పండుగ వాతావరణంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి ప్రారంభించారు. నిరుపేద లబ్ధిదారుల ఆనందభాష్పాల నడుమ ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు అందించి ముగ్గులు పోసి నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో రవీందర్‌తోపాటు వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండపు చరణ్ పటేల్ పుల్లూరి శ్రీనివాసరావు నల్లాని సురేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడ శ్రీకాంత్ వంటకాల రాజిరెడ్డి తక్కల్లపల్లి అశోక్ రావు అబ్బరవేనా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తలు సూచించిన ఎరువులను వాడాలి



**నెక్కొండ, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవి ద్యాలయం రైతులకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని వరంగల్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు బైరి రాజు,స్వాతి తెలిపారు. కాగా నెక్కొండ మండలంలోని రెడ్లవాడలో జరిగిన ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రాజు,స్వాతి పాల్గొని మాట్లాడారు.. శాస్త్రవేత్తలు మరియు అధికారుల సూచనల మేరకు సిఫారసు చేసిన ఎరువులను మాత్రమే రైతులు వినియోగించాలని పేర్కొన్నారు. విత్తనాలు,పురుగు మందులు కొనుగోలు చేసిన అనంతరం రశీదును భద్రపరచుకోవాలని తెలిపారు. వివిధ పంటల్లో ప్రస్తుత పరిస్థితుల్లో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రాజీవ్ లోచన్,వరంగల్ వ్యవసాయ కళాశాల విద్యా ర్థులు హరిని,వాణి, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# సుపరిపాలనకు నిదర్శనం పీఎం మోడీ పాలన



**మాసాయిపేట, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం కేంద్రంలో సోమవారం మెదక్ పార్లమెంట్ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ 11 ఏళ్ల సుపరిపాలన గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్టికల్ 370 రద్దు, త్రిబుల్ తలాక్, పీఎం ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఉజ్వల యోజన, జన్‌ధన్ యోజన, నోట్ల రద్దు, రామమందిర నిర్మాణం, బేటి పడావో బేటి బచావో, సుకన్య సమృద్ధి యోజన తదితర సంక్షేమ పథకాలపై చర్చించినట్లు మాసాయిపేట భారతీయ జనతా పార్టీ మండలం అధ్యక్షులు మొలుగు నాగేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రబారి ఎ. శ్రీనివాస్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి నవీన్ యాదవ్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ సాయి తేజ, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఆకారం బాబు , మండల కార్యవర్గ సభ్యుడు ముక్క యాదగిరి, మాజీ చేగుంట మండలం ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, భూత్ అధ్యక్షులు నరేందర్, రాములు , సాయి బిజెపి నాయకులు రాము నాయక్, లింగం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దర్బార్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్



**ఏటూరునాగారం, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (41)దరఖాస్తులు చిత్ర మిశ్ర కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది. బొగ్గులపల్లీ గ్రామం మహాముత్తారం మండలం జయశంకర్ జిల్లా నుండి గ్రామా రైతులు (14) గతంలో బోర్లు వేయడం జరిగింది అట్టి బోర్లకు కరెంటు మోటారు, విద్యుత్ సౌకర్యం కల్పించమని దరకాస్తు చేశారు. భాలసముద్రం ,హన్మకొండ జిల్లా, పిడి ప్రభుత్వ ఆశ్రమ హై స్కూల్ బాలురు కోడిశాల తాడ్వాయి మండలం, టీజీ టీ డబ్ల్యూ ఆర్ డి సి బాలికలు ములుగు ఏ ఏటూర్ నాగారం (3) డిప్యుటేషన్ కొరకు దరఖాస్తు చేశారు. ఏజెన్సీ గ్రామలు అందుగులమీది,తిమ్మాపూర్, భుర్గుపేట ,మండలం వెంకటాపూర్, జిల్లా ములుగు నుండి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కొరకు దరకాస్తు చేసినారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా డివిజన్ అధ్యక్షులు గారి నుండి ఆదివాసి సంఘ నాయకులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాహించాలని దరకాస్తు చేసినారు. గోవిందరావు పేట మండలంలో ముంపుకు గురైన ప్రాజెక్ట్ నగర్ గ్రామా గిరిజనలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాహించాలని దరఖాస్తు చేశారు.

# బోర్ మోటర్ ప్రారంభించిన జెఎస్ఆర్



**అక్కన్నపేట, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** అక్కన్నపేట మండలం పంతులు తండా గ్రామంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంజూరు చేసిన బోర్ బావి మోటార్‌ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెఎస్ఆర్ (జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి) కొబ్బరి కాయ కొట్టి స్విచ్ ఆన్ చేసి బోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జనపరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం అని,బోర్ మంజూరు చేసినటువంటి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కీ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,గ్రామాల అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి, హుస్నాబాద్ టౌన్ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబు,జిల్లా కౌన్సిల్ మెంబర్ కర్ణకంటి నరేష్,పంతులు తండా మాజీ సర్పంచ్ హేము రాథోడ్,1వ వార్డు మెంబర్ జుంమ్మా నాయక్ 2వ వార్డు మెంబర్ లావుడ్య రాజేశ్వరి, సిపిఎం పార్టీ నాయకులు భాను నాయక్,బీజేపీ నాయకులు రైనా నాయక్, బానోతు అనిల్ నాయక్,సుధాకర్ నాయక్,రంగయ్య నాయక్, లావుడ్య భిక్షపతి నాయక్,బానోత్ సరిరాం,భూక్య లాలు నాయక్ భూక్య హర్యి,లావుడ్య మీఠియా,లావుడ్య గోపాల్, లావుడ్య జాంమ్లా,లావుడ్య ఈర,భూక్య కిషన్,భూక్య హరి చాపతండా అధ్యక్షుడు సమ్మన్న లావుడ్య పింపియ్య, లావుడ్య కిషన్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బస్‌పాస్ చార్జీలను పెంచిన తెలంగాణ ఆర్టీసీ

**హుస్నాబాద్, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది ప్రయాణికులపై చార్జీల బాదుడుకు సిద్ధమైంది ఈ క్రమంలోనే తాజాగా బస్సు పాస్ రేట్లను పెంచుతూ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది, దీంతో పెరిగిన ధరలు నేటి నుంచే అమలు లోకి రానున్నాయి. ఈ ధరల పెంపు ప్రభావం సాధారణ ప్రయాణికులతో పాటు విద్యార్థులపై కూడా తీవ్రంగా పడనుంది. ఆర్టీసీ తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం, పాస్ చార్జీలను సగటున 20 శాతం లేదా అంతకంటే ఎక్కువగా పెంచినట్టు తెలుస్తోంది. పెరిగిన పాస్ చార్జీలు ప్రకారం.. గతంలో రూ.1,150 ఉన్న ఆర్డినరీ పాస్, ఇప్పుడు రూ.1,400కి పెరిగింది. రూ.1,300గా ఉన్న మెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్, ప్రస్తుతం రూ.1,600కి పెరిగింది. అలాగే రూ.1,450గా ఉన్న మెట్రో డీలక్స్ పాస్, ఇప్పుడు రూ.1,800గా అమలులోకి వచ్చింది. గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ పాస్ ధరలు కూడా గణనీయంగా పెరిగినట్టు అధికారిక సమాచారం. ఈ పెంపుతో సామాన్య ప్రజానీకానికి రవాణా ఖర్చులు అధికమవు తాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థులు, ఉద్యోగులు, రోజూ బస్సుల్లో ప్రయాణిం చే వారు ఇప్పటికే పెరిగిన ధరలతో సతమత మవుతు న్నారు. మరింతగా ప్రభుత్వ వివరణ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# పేర్కపల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సైదాపూర్, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పేర్కపల్లి గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ప్రాథమిక ఉన్నత పాఠశాల 2005 మరియు 2006 సంవత్సరం .లో విద్యార్థులు బాల్యం నుంచి ఒకే ఊరిలో కలిసిమెలిసి ఆడుతూ పాడుతూ పెరిగిన ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న స్నేహితులంతా ఒకే ఊరికి చెందినవారైనప్పటికీ వేరువేరు ప్రాంతాలలో ఉద్యోగాలు చేసుకోవడంతో ఎవరికి వారు ఉరుకుల పరుగుల జీవితాలు కావడం వల్ల ఒకరినొకరు కలుసుకోవడం అరుదుగా జరిగేది అందువలన స్నేహితులంతా కలిసి వాళ్లు కలిసి మెలిసి ఆడుతూ పాడుతూ పదవ తరగతి చదువుకున్న రోజులను గుర్తు కు చేసుకోవాలన్న



ఉద్దేశంతో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పేర్కపల్లి పాఠశాల లో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దీనికి ముందు వారు పూర్వం చదువుకున్న పాఠశాలకు వెళ్లి అలనాటి రోజులను గుర్తుచేసుకొని వారి యొక్క తరగతి గదులను చూసి అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి వాళ్లకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించారు. వాళ్లు చాలా రోజులకు విద్యార్థులను కలవడంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులంతా వాళ్ల కష్టసుఖాల గురించి చెప్పుకొని అలనాటి రోజులు గుర్తుచేసుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు జి సత్యం ఏ సత్యం మలీ నాదశాస్త్రి లక్ష్మణ్ సుధాకర్ విద్యార్థులు అశోక చారి వెంకట్రాజ్యం భాస్కర్ నవీన్ రాజయ్య మమత పలువురు పూర్వ విద్యార్థులు ఉన్నారు.

# పేదలకు అండగా ప్రభుత్వ పాలన

## అర్హులైన అందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**ఖమ్మం, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన మన రాష్ట్రంలో కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి, ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి పలు రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో 94 లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం- సూర్యాపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఆటో నగర్- పొన్నేకల్ డొంక వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, రెండు పడకల గృహం అప్పగింత ధృవ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. పోలేపల్లి గ్రామంలో పోలేపల్లి నుండి రాజీవ్ గృహకల్ప కాలనీ ఎన్.ఎస్. కెనాల్ లాక్స్ వరకు 2 కోట్ల 86 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామం ఎస్సీ నివాస ప్రాంతంలో 50 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించనున్న 11 అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ఎల్.బాబు, భారతి దంపతుల ఇంటి నిర్మాణానికి భూమి పూజలు చేసి, త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని, వెంట వెంటనే డబ్బులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తెల్దారుపల్లిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... 50 లక్షలతో నేడు అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని, వీటిని మరో 10 రోజులలో పూర్తి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో 81 లక్షల రూపాయల విలువ గల సిసి రోడ్లను గ్రామంలో నిర్మించామని మంత్రి గుర్తు చేశారు. ముత్యాలమ్మ గుడి నుంచి దోబిఘాట్ వరకు, ఖమ్మం నుంచి కోదాడ తెల్దారుపల్లి, తెల్దారుపల్లి నుంచి రాముడి చెరువు, తెల్దారుపల్లి నుంచి తల్లంపాడు వరకు 10 కోట్ల 50 లక్షల రూపాయల తో 4 రోడ్లు మంజూరు చేసామని మంత్రి తెలిపారు. 81 లక్షల రూపాయలతో ఖమ్మం నుంచి తెల్దారుపల్లి వరకు రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేసామని అన్నారు. 20 లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశామని, నీటిపారుదల శాఖ సంబంధిత రెండు పనులు పూర్తి చేశామని త్రాగునీటి ఇబ్బందులు పరిష్కరించామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల కోసం గతంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ నూతనంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం సరఫరా, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా 12 వేల రూపాయలకు పెంపు, 21 వేల కోట్ల రుణ మాఫీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గ్రామంలో 60 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, గత పాలకులు విస్మరించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తి చేస్తున్నామ ని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకుంటుందని, పేదలకు అండగా ఉండే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూ... గత ఏడాదిన్నర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్, రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం సరఫరా చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాలలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైయిన్, నీటి పారుదల కాల్వలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు వందల కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లను 200 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రామ్ ప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..



## మండల వ్యాప్తంగా బడిబాట

**ఏన్కూర్, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** మండల వ్యాప్తంగా బడిబాట కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి తల్లితండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లోని నాణ్యమైన విద్యా విధానాల గురించి వివరిస్తున్నారు. ఆధునిక మౌలిక సౌకర్యాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న అవకాశాలను ఉదాహరణలతో వివరిస్తూ, పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు గురుకుల విద్యాలయాల్లో సీట్లు సాధిస్తూ, ఉత్తమ ఫలితాలతో రాణిస్తున్నారని ఉపాధ్యాయులు గర్వంగా తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే కేంద్రాలుగా నిలుస్తున్నాయని, నాణ్యమైన విద్యను అందించడంలో తమ వంతు కృషి చేస్తున్నామని ఉపాధ్యాయులు వెల్లడిస్తున్నారు. తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత



**సంగారెడ్డి, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** అందోల్ నియోజకవర్గం చౌటాకూర్ మండల్ తాడ్ దన్ పల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి విడతలో భాగంగా 8 ఇల్లు మంజూరయ్యాయని, ఇది నిరంతరమైన ప్రక్రియ విడతల వారీగా అర్హులైన వారందరికీ ఇళ్ల మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు ఇల్లు నిర్మాణం చేపట్టడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నత్తి దశరథ్ , ఎంపీడీవో శంకర్, హౌసింగ్ ఏఈ శ్రీదేవి,గ్రామపంచాయతీ సెక్రటరీ సిద్ధమ్మ , మండల మైనార్టీ ప్రెసిడెంట్ ఎండి మౌలానా, మాజీ ఎంపీటీసీ ఈశ్వర్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీహరి, కాంగ్రెస్ మండల నాయకులు గణేష్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హేసాన్‌పాశ, కాంగ్రెస్ పార్టీ గ్రామ సలహాదారులు ఎండి జమారుద్దీన్, ఆంజనేయులు, కృష్ణకాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పామెన అంజమ్మ, ఎండి రసూల్, ఆస్మా బేగం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆటోడ్రైవర్ షైక్ ఖదీర్

### ఆటోలో మరిచిపోయిన 12.5 తులాల బంగారం, నగదు తిరిగి ప్రయాణికునికి అందజేత



**సంగారెడ్డి, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** ఆటోలో ప్రయాణిస్తు ఆభరణాలు ఉన్న బ్యాగ్ మర్చిపోయిన అనంతరం మళ్ళీ ఆ బ్యాగ్ దొరకడంతో సంతోషించారు ఈ సంఘటన సంగారెడ్డి లో చోటుచేసుకుంది, సంఘగోని శ్రీనివాస్ గౌడ్ కల్వేర్ శుభకార్యానికై సంగారెడ్డి మల్కాపూర్ చౌరస్తాలో నివాసం ఉంటున్న బంధువుల ఇంటికి వచ్చి తిరిగి కుటుంబ సభ్యులతో కలిసి కల్వేర్ వెళ్తుండగా ఈ రోజు ఉదయం అందాజ 8:00 గంటల సమయంలో మల్కాపూర్ చౌరస్తాలో ఆటో ఎక్కి సంగారెడ్డి కొత్తబస్ స్టాండ్ కు వచ్చి, బంగారు ఆభరణాలు, నగదు కలిగిన బ్యాగ్‌ను ఆటోలో మరిచి వెళ్లిపోగా, కొంత సమయం తరువాత అదిగమనించిన ఆటో డ్రైవర్ షైక్ ఖదీర్ అట్టి బ్యాగ్ ను సంగారెడ్డి టౌన్ పోలీసు స్టేషన్‌లో అందజేశారు. తమ బ్యాగ్ మిస్ అయిందని గుర్తించిన సంఘగోని శ్రీనివాస్ గౌడ్ నేరుగా పోలీసు స్టేషన్‌కు రాగా మిస్ అయిందనుకున్న బ్యాగ్ ను చూసి సంతోషించారు. ఆటో డ్రైవర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రయాణికులు మరిచిపోయిన/ పోగొట్టుకున్న తమ విలువైన బంగారం, నగదు కలిగిన బ్యాగ్ ను తిరిగి ప్రయాణికులకు అందించడంలో ఆటో డ్రైవర్ షైక్ ఖదీర్ తండ్రి లతీఫ్, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం నాలసాబ్ గడ్డ, సంగారెడ్డి టౌన్. మానవత్వాన్ని చాటుకున్నాడాని. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. షైక్ ఖదీర్ ను అభినందించి, నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్ ప్రయాణిడు సంఘగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## అర్జీలు వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్



**ఖమ్మం, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తో కలిసి అర్జీలను స్వీకరించారు. ఖమ్మం కాల్వ ఒడ్డులోని హిందూ స్మశాన వాటిక నిర్వహణ కమిటీ ఖమ్మం మున్నేరు నదిపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో తమకు చెందిన 14 షాపులను తొలగించారని, వీటి ద్వారా వచ్చే ఆదాయంతో మధ్యాహ్న భోజనం, ఐ బ్యాంక్ వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని, దయచేసి ఇట్టి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన పగడం దేవకర్మ తాము కరోనా సమయం నుంచి స్వీపర్ గా పని చేస్తున్నానని, తనను నేడు విధుల నుంచి తొలగించారని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణిలో డిఆర్వో ఏ.పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏఓ అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించండి : కలెక్టర్



**మెదక్ ప్రతినిధి, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన 50 ఫిర్యాదులను, వినతులను ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ లు స్వీకరించారు. ధరణి 23, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు -02, రుణమాఫీ -02, ఇతర సమస్యల-23 మొత్తం- 50 దరఖాస్తు లు స్వీకరించారు. అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యా దులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్య మివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తూ లిఖితపూర్వక వివరణ అందజేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, కలెక్టరేట్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## విపత్తు నిర్వహణ సమన్వయంతో చేపట్టాలి

### విపత్తుల నిర్వహణపై ఎస్డిఆర్ఎఫ్ పోలీస్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం

**ఖమ్మం, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** విపత్తు నిర్వహణ కార్యక్రమాలను సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, కలెక్టరేట్ సమావేశం మందిరంలో విపత్తుల నిర్వహణపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సంబంధిత ఎస్డిఆర్ఎఫ్ పోలీస్ అధికారులతో సమీక్షించారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరద, తీసుకున్న చర్యలు, తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... ఎప్పుడు రాని విధంగా గత సంవత్సరం భారీ స్థాయిలో వరద వచ్చిందని కలెక్టర్ తెలిపారు. 2023 లో వచ్చిన 24 అడుగుల వరద అతి పెద్దది అనుకుంటే 2024 సంవత్సరంలో 40 అడుగుల వరద వచ్చిందని అన్నారు. ఆ సమయంలో సామాజిక మాధ్యమాల్లో చాలా మేరకు తప్పుడు ప్రచారాలు జరిగాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో వరద ఉధృతి అధికంగా ఉండటం, ఎస్.డి.ఆర్.ఎఫ్., ఎన్.డిఆర్.ఎఫ్. బృందాలు ముందుగా లేకపోవడం, ప్రజలు ముందుగా వరద ఉధృతి ఊహించకపోవడం వంటి అనేక కారణాల వల్ల చాలా ఇబ్బందులకు గురి అయ్యామని కలెక్టర్ తెలిపారు. పాత తప్పులు పునరావృతం కాకుండా ఖమ్మం జిల్లాలో వరద పరిస్థితులపై అప్రమత్తంగా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టామని అన్నారు. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో కురిసే వర్షం వివరాలను కూడా ట్రాక్ చేస్తు, మున్నేరు, ఇతర నదుల ప్రవాహాల వివరాలను వాట్సప్ గ్రూపుల ద్వారా జిల్లా అధికారులకు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ 1077 నెంబర్ తో ఏర్పాటు చేశామన్నారు. 380 మంది సామాన్య ప్రజలకు శిక్షణ అందించి ఆపద మిత్రలను ఏర్పాటు చేశామని అన్నారు. విపత్తు సమయంలో వచ్చి అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ. పద్మశ్రీ, ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందం అసిస్టెంట్ కమాండెంట్ డి.శ్రీనివాస్ రావు, ఆర్.ఎస్.ఐ. లు శ్రీవాస్తవ్, శ్రీకాంత్, సురేష్, ఆర్.ఐ. జానయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## శివప్రసాద్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** జూన్ 2వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ నందు జరిగిన తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలలో భాగంగా తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డును అందుకున్న కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ని సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తమ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందుకు గాను ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ఈ అవార్డును దక్కించుకోవడం జరిగింది. పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసే అధికారులు, సిబ్బందికి ఎప్పటికైనా ప్రత్యేక గుర్తింపు, గౌరవం లభిస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ కూడా పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఇన్స్పెక్టర్లను అభినందించిన ఎస్పీ



**సంగారెడ్డి, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** 2012లో పోలీసు శాఖలో సబ్-ఇన్స్పెక్టర్స్‌గా నియామకమైన వెంకట్ రెడ్డి ఎస్ఐ, ప్రసాద్ రావ్ ఎస్ఐలు గడిచిన 13 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్‌లలో యస్‌హెచ్‌ఓలుగా విధులు నిర్వహించి, విశిష్ట సేవలందించారు. సర్వీసులో ఎలాంటి రిమార్క్ లేకుండా అధికారుల మన్ననలు పొందారని, వీరు అందించిన ఉత్తమ సేవలకు గాను ఇన్స్పెక్టర్స్‌గా పదోన్నతి కలిస్తూ మల్టీ జోన్-2 ఐజి వి.సత్యనారాయణ ఉత్తర్వులు వెలువరిచారని ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సుధీర్ఘ సర్వీస్‌లో ఎలాంటి రిమార్క్ లేకుండా ఇన్స్పెక్టర్స్ గా పదోన్నతి పొందడం అభినందనీయమని, పదోన్నతి పొందిన వెంకట్‌రెడ్డి, ప్రసాద్ రావ్‌లను ఎస్పీ అభినందించి, ఇన్స్పెక్టర్ ర్యాంక్ చిహ్నంను ధరింపజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జైలుశిక్ష - జరిమాన

**మట్టెవాడ, జూన్ 9 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్, ట్రాఫిక్ ఏసిపి టి.సత్యనారాయణ పర్యవేక్షణలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డ 51 మంది వ్యక్తులను మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం ముందు హాజరుపరచగా మాదాసి సురేష్ (29), బరుపతి ప్రసాద్ (38)లకు మూడు రోజుల జైలుశిక్ష పడగా హుజురాబాద్ సబ్ జైలుకు పంపించి, మిగతా 49 మంది వ్యక్తులకు రూ.60,800 జరిమాన విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ తెలిపారు. అంతేగాక డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఇద్దరు వ్యక్తులను కోర్టులో హాజరు పరచగా వారికి మెజిస్ట్రేట్ రూ.1,800/- జరిమాన విధించినట్లు సీఐ రామకృష్ణ వెల్లడించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com